Flat No. 101, H. No. 1-8-702/4, Vijetha Madhuram, Near Shankar Mutt, Nallakunta, Hyderabad-44, Tel: 040-2760 5490/91,
web: www.vysproindia.org, e-mail: vysproindia@rediff.com

Dayakar Gelli, President · Ln. G Madhu Mohan, General Secretary · B. Srinivas, Treasurer · R. Srinivasa Rao, Chairman - Calendar Committee

Vice Presidents: N Chandra Sekharaiah, G Venugopal ■ Joint Secretaries: S Narayana Murthy, R Srinivasa Rao


కల్యాది 5110 శాలివాహనశకం 1931 స్వస్తిశ్రీ
విరోధినామ సంవత్సర చైత్ర శుక్ల షష్ఠి బుధవారం
మొదలు వైశాఖ శుక్ల షష్ఠి గురువారం వరకు
హిజిరా 1430 రబిసాని చ 5 మొదలు జుమాదిలావల్ చ 5 వరకు

## 2009
## ఏప్రిల్ APRIL

తిథినక్షత్రముల సమాప్తి కాలములు వర్జ్యము యొక్క ఆరంభ సమాప్తి కాలములు ఇండియన్ స్టాండర్డ్ గంటలలో చూపబడినవి. ఉ-ఉదయం, ప-పగలు, మ-మధ్యాహ్నం, సా-సాయంత్రం, రా-రాత్రి, తె-తెల్లవారుఝాము

| తేది | సూ.ఉ. | సూ.అ. | తేది | సూ.ఉ. | సూ.అ. |
|---|---|---|---|---|---|
| 1 | 6-00 | 6-08 | 15 | 5-50 | 6-11 |
| 7 | 5-54 | 6-11 | 22 | 5-45 | 6-12 |

| | | | | | |
|---|---|---|---|---|---|
| **SUN ఆది**<br>రాహు సా 4.30-6.0<br>యమ మ 12.0-1.30<br>దు సా 4.20-5.08 | | **5** ౧౫<br>ఏకాదశి రా12-54 ఆశ్లేష సా5-57<br>వ ఉ 7-26 మొ 8-57 కు<br>వ తె 5-21 మొ | **12** ౨౨<br>తదియ రా 8-35<br>విశాఖ సా 5-47<br>వ రా 10-05 మొ 11-48 కు | **19** ౨౯<br>నవమి ఉ 7-22<br>శ్రవణం ఉ 7-47<br>వ ప 12-07 మొ 1-51 కు | **26** ౬<br>వైశాఖ శుక్ల పాడ్యమి ఉ 7-31<br>భరణి ప 12-15<br>వ రా 11-44 మొ 1-16 కు |
| **MON సోమ**<br>రాహు ఉ 7.30-9.0<br>యమ ప 10.30-12.0<br>దు ప 12.20-1.08<br>దు రా 2.47-3.34 | | **6** ౧౬<br>ద్వాదశి రా 11-03 మఘ సా 4-43<br>శేవ ఉ 6-52 కు<br>వ రా 12-26 మొ 1-59 కు | **13** ౨౩<br>చవితి రా 9-51<br>అనూరాధ రా 7-36<br>వ రా 1-43 మొ 3-27 కు | **20** ౩౦<br>దశమి ఉ 8-49<br>ధనిష్ఠ ప 9-50<br>వ సా 5-31 మొ 7-13 కు | **27** ౭<br>విదియ ఉ5-49 ఉపరి తదియ<br>రా3-39 కృత్తిక ప11-12<br>వ రా 2-19 మొ 3-50 కు |
| **TUE మంగళ**<br>రాహు మ 3.00-4.30<br>యమ ప 9.00-10.30<br>దు ప 8.20-9.08<br>దు రా 10.52-11.39 | | **7** ౧౭<br>త్రయోదశి రా 9-30<br>పూర్వఫల్గుణి మ 3-50<br>వ రా 10-55 మొ 12-40 కు | **14** ౨౪<br>పంచమి రా 11-33<br>జ్యేష్ఠ రా 9-49<br>వర్జ్యము లేదు | శక వైశాఖ **21** ౧<br>ఏకాదశి ప 9-51<br>శతభిషం ప 11-26<br>వ సా 6-10 మొ 7-50 కు | **28** ౮<br>చవితి రా 1-32<br>రోహిణి ప 9-51<br>వ మ 3-06 మొ 4-36 కు |
| **WED బుధ**<br>రాహు ప 12.00-1.30<br>యమ ఉ 7.30-9.00<br>దు ప 11.32-12.20 | శక చైత్ర **1** ౧౧<br>చైత్ర శుక్ల షష్ఠి ప 12-30<br>మృగశిర రా 12-19<br>వ ఉ 7-08 మొ 8-38 కు | **8** ౧౮<br>చతుర్దశి రా 8-22<br>ఉత్తరఫల్గుణి మ 3-25<br>వ రా 11-44 మొ 1-19 కు | **15** ౨౫<br>షష్ఠి రా 1-29<br>మూల రా 12-17<br>వ రా 10-31 మొ 12-16 కు | **22** ౨<br>ద్వాదశి ప 10-22<br>పూర్వాభాద్ర ప 12-33<br>వ రా 10-24 మొ 12-02 కు | **29** ౯<br>పంచమి రా 11-09<br>మృగశిర ఉ 8-20<br>వ సా 4-10 మొ 5-40 కు |
| **THU గురు**<br>రాహు మ 1.30-3.0<br>యమ ఉ 6.00-7.30<br>దు ప 9.56-10.44<br>దు రా 2.47-3.34 | **2** ౧౨<br>సప్తమి ప 10-08<br>ఆర్ద్ర రా 10-40<br>వ ఉ 8-08 మొ 9-38 కు | **9** ౧౯<br>○ పూర్ణిమ రా 7-41<br>హస్త మ 3-10<br>వ రా 11-17 మొ 12-54 కు | **16** ౨౬<br>సప్తమి రా 3-33<br>పూర్వాషాఢ రా 2-53<br>వ ప 10-54 మొ 12-40 కు | **23** ౩<br>త్రయోదశి ప 10-22<br>ఉత్తరాభాద్ర మ 1-10<br>వ రా 1-14 మొ 2-50 కు | **30** ౧౦<br>షష్ఠి రా8-41 ఆర్ద్ర ఉ6-41<br>ఉపరి పునర్వసు తె 4-0<br>వ మ 1-28 మొ 2-58 కు |
| **FRI శుక్ర**<br>రాహు ప 10.30-12.0<br>యమ మ 3.00-4.30<br>దు ప 8.20-9.08<br>దు రా 12.26-1.13 | **3** ౧౩<br>అష్టమి ఉ7-42 ఉపరి నవమి<br>తె3-36 పునర్వసు రా8-59<br>వ ప 9-49 మొ 11-19 కు<br>వ తె 4-28 మొ 5-58 కు | **10** ౨౦<br>కృష్ణ పాడ్యమి రా 7-27<br>చిత్ర మ 3-32<br>వ రా 9-30 మొ 11-09 కు | **17** ౨౭<br>అష్టమి తె 5-34<br>ఉత్తరాషాఢ తె 5-26<br>వ ప 11-43 మొ 1-29 కు | **24** ౪<br>చతుర్దశి ప 9-52<br>రేవతి మ 1-17<br>వర్జ్యము లేదు | |
| **SAT శని**<br>రాహు ప 9.00-10.30<br>యమ మ 1.30-3.00<br>దు ఉ 5.56-7.32 | **4** ౧౪<br>దశమి రా 3-02<br>పుష్యమి రా 7-24<br>వర్జ్యము లేదు | **11** ౨౧<br>విదియ రా 7-46<br>స్వాతి సా4-24<br>వ రా 10-19 మొ 12-0 కు | **18** ౨౮<br>నవమి పూర్తి<br>శ్రవణం పూర్తి<br>వ ప 9-48 మొ 11-33 కు | • **25** ౫<br>అమావాస్య ఉ8-54 అశ్వని ప12-58<br>వ ప 9-01 మొ 10-36 కు<br>వ రా 10-18 మొ 11-52 కు | |

**పండుగలు వ్రత విశేషాలు**

1 శృంగేరి జగద్గురు భారతీ తీర్థ మహాస్వామివారి వర్షవర్ధంతి
2 సూర్యపూజ శుక్రమూఢమిత్యాగం
3 శ్రీరామనవమి
5 బాబు జగ్జీవన్‌రాం జయంతి
4 యమధర్మరాజదశమి
6 వామనద్వాదశి దవనోత్సవము
7 అనంగ త్రయోదశి మహావీర్ జయంతి
8 శివాపూజ, కర్దమక్రీడ
9 మదనపూర్ణిమ మహాచైత్రి, దవనపూజ
10 గుడ్‌ఫ్రైడే
12 ఈస్టర్ సండే

13 మేష సంక్రాంతి రా2-05 విషువత్పుణ్యకాలం తమిళ సంవత్సరాది సౌరసంవత్సరాది అశ్వనీకార్తె రా 2-05
14 డా॥ అంబేద్కర్ జయంతి
23 మాసశివరాత్రి
24 శివసన్నిధౌస్నానం
27 అక్షతృతీయ పరశురామ జయంతి భరణీకార్తె సా 6-16
29 శంకర జయంతి


98490 30308

*Assuring world class quality and services*

LAXMI SEEDS®



*With best compliments from ...*

YAAGANTI SEEDS PVT. LTD.
(Producers & Marketers of LAXMI SEEDS)
411 B, Babukhan Estate, Basheerbagh
Hyderabad - 500 001. Ph : 6610 1708, Tel Fax : 6610 7171
Website : www.yaagantiseeds.com
e-Mail : yvr@yaagantiseeds.com

Roto Gravure
Offset
Ad Service
Designing

With best comliments from...

Coral Print Pack Pvt. Ltd.
MULTI COLOUR ROTO GRAVURE PRINTING
the ULTIMATE packaging solutions

an association with Coral Ads · Anu Computer Graphics · Srujana Enterprises

#24-113/1, Lakshminarayana Colony, New IDA, Uppal, Hyderabad-39.
Tel: 040 2720 5153, Fax: 040 2720 1596, Cell: 9849 030308, 9246 294816, 9246 224811/13-15, e-mail: coralads@gmail.com

## మీ ఆరోగ్యం మీ చేతుల్లో (ముందుపేజీ నుంచి)

**7. కంటి చూపు పెరగాలంటే :** పూర్వం కంటి చూపు తగ్గితే ఇక అక్కడ నుండీ ముసలి వయస్సు వచ్చినట్లుగా లెక్కవేసుకునేవారు. ఈ మధ్య బాల్యదశ పూర్తి కాకుండానే కంటి చూపు తగ్గిపోతుంది. కొన్ని జీవులు 400 నుండి 1000 సం॥వరకు జీవించేవి ఉన్నవి. అంతకాలం జీవించినా ఏ జీవికి ఇంత వరకు కళ్ళజోడు అవసరం తెలియకుండానే జీవించగలుగుతున్నాయి. అన్నీ ఉడికించి, వార్చి, మాడ్చి, అందులో ఉప్పు, నూనెలు కలుపుకుని తినేసిరకి, కంటి అవసరాలు ఆహారం ద్వారా తీరడం లేదు. ప్రకృతిలో పచ్చదనాన్ని చూసి విశ్రాంతి పొందవలసింది పోయి జిగేలుమనే రంగురంగుల బొమ్మలు చేసేసరికి శుభ్రంగా చెడిపోతున్నాయి. దీనికి పరిష్కార మార్గం, మళ్ళీ సహజంగా జీవించడమే.

**చిట్కాలు :** 1) ప్రతిరోజూ ఉదయం క్యారెట్ కొంచెం ఎక్కువగా వేసుకుని పచ్చికూరల రసం త్రాగాలి. 2) అవకాశమున్నవారు మునగ ఆకును రోజూ కొంత పచ్చికూరల రసంలో వేసుకుని త్రాగితే మంచిది. లేదా వారానికి 1,2 రోజులు విడిగా మునగ ఆకు రసాన్ని తీసి దానిలో నీరు ఎక్కువగా కలిపి, తేనె, నిమ్మరసం కలుపుకొని త్రాగగలిగినా మంచిదే. 3) రోజూ మధ్యాహ్నం భోజనంలో ఆకుకూరలను తప్పనిసరిగా వండుకుని తినాలి. 4) అవకాశముండి దొడ్డిలో ఆకుకూరలను స్వయముగా పండించుకున్నవి అయితే పచ్చికూరల రసంతో రోజూ ఆకుకూరలను వేసుకుని త్రాగితే మరీ మంచిది. 5) ఏ కాలంలో దొరికే పండల్లను ఆ కాలంలో రోజుకి 20 శాతమన్నా తినాలి. 6) ఉప్పును ఎంత దూరంగా ఉంచగలిగితే అంత మంచిది. ఉప్పు వల్ల కంటిలో సూక్ష్మమైన రక్తనాళాలు తొందరగా పాడైపోతున్నాయి.

**8. మొటిమలు తగ్గాలంటే :** చర్మంలోని చెమట గ్రంథులు స్రవించే సీబమ్ అనే పదార్థము చర్మంపై చేరిన బాక్టీరియాతో కొన్ని రసాయనిక చర్యలకు లోనుకావడం వలన వెంట్రుకల కుదుళ్ళు ఒక లాంటి ఇన్‌ఫెక్షన్‌కి గురి అవుతాయి. సీబమ్ అనే పదార్థాన్ని ఉత్పత్తిచేసే సెబేసియస్ నాళాలు పూడుకుని పోతాయి. దీని ఫలితంగా లోపలనుండి గట్టి పొక్కులు నలుపు లేదా తెలుపు కొసలతో తయారవుతాయి. వీటినే మొటిమలు అంటారు. మలబద్ధకం బాగా వున్నవారికి కూడా చర్మంలో వ్యర్థపదార్థాలు ఎక్కువగా పేరుకుని మొటిమలు ఇంకా పెరుగుతాయి. నీరు తక్కువగా త్రాగేవారికి కూడా చర్మం శుభ్రంగాక మొటిమలు వచ్చే అవకాశముంటుంది.

**చిట్కాలు :** 1) మొటిమలను గిల్లడం గానీ, పిండడం గానీ చేయవద్దు. ఇలా చేస్తే మచ్చలు లేదా గుంటలు పడతాయి. 2) ముఖానికి పై పూతల మందులు రాయడం మానండి. సబ్బులు కూడా మాని, ముఖాన్ని సున్నిపిండితో గానీ, మెత్తటి గుడ్డతోగానీ రుద్దుకోండి. 3) నల్లటి మట్టిని తెచ్చుకుని దానిని మెత్తగా పొడిచేసి, దానిలో తుక్కు తీసి, దానిని ఎండలో 2,3 రోజులు ఎండ బెట్టి ఆ మట్టిని పూతకు వాడుకోవచ్చు. ఆ బాగు చేసిన మట్టిని నీటిలో కొంత వేసి 1,2 రోజులు నాననిచ్చి ఆ చల్లటి మట్టిని వాడుకోవాలి. ముఖానికి కొద్దిగా నిమ్మరసం, కొబ్బరినూనె (కొద్దిగా) కలిపి రాసి ముందు బాగా మర్ధన చేసి, ఆ తరువాత ఆ చల్లటి మట్టిని ముఖభాగంపై, మొటిమల భాగంపై పట్టిన మందాన్ని పూయండి. ఆ మట్టిని అలా 20,25 నిమిషాలు ఉంచుకుని, కడిగి వేయవచ్చు. మట్టిని వేయడం వల్ల, మర్ధన వల్ల చర్మ రంధ్రాలలో పేరుకున్న చెత్త అంతా శుభ్రం అవుతుంది. ఇలా రోజు ఒకసారి పొట్ట ఖాళీగా ఉన్నప్పుడు వేసుకుంటే మంచిది. పౌడర్‌లు కూడా రాయక పోతే మంచిది. ముఖం నలుపుగా అయినవారు కూడా రంగురావడానికి ఇలా మట్టి రోజూ వేసుకుంటే మంచిది. చర్మం మంచి కాంతిగా తయారవుతుంది. కాకపోతే మట్టి వేసుకుని ఇళ్ళలో తిరిగే పని చేస్తూ ఉంటే లేదా కాలక్షేపానికి టి.వి. వద్ద కూర్చున్నా ఏ పిల్లలన్నా చూస్తే దడుచుకుని జ్వరం కూడా వస్తుంది. 4) మంచి నీటిని 4,5 లీటర్లు త్రాగితే మంచిది. 5) ఉదయం క్యారెట్ జ్యూస్, సాయంకాలం పండ్ల రసాలు త్రాగితే చర్మంపై మచ్చలు త్వరగా మాని మంచి రంగు వస్తుంది. వీటివల్ల రక్తంలో దోషాలు కూడా పోతాయి. 6) విరేచనం సాఫీగా అయ్యేట్లు జాగ్రత్తపడండి.

**9. ప్రయాణపు బడలిక రాకూడదంటే :** ప్రయాణం అంటేనే అది ఒక సరదా. ఆ సరదాలో ఇంకొక సరదా, రకరకాలుగా చేసుకుని కూడా తీసుకుని వెళ్ళి, ఆ ప్రయాణంలో అటూ ఇటూ చూస్తూ వచ్చేవారిని, పోయేవారిని పరిశీలిస్తుంటే అసలు ప్రయాణం చేస్తున్నట్లే తెలియదు. అప్పుడే మన ఊరొచ్చేసిందా అనిపిస్తుంది. నీళ్ళు త్రాగితే మూత్రం వస్తుందని అవి త్రాగకుండా, అంతా తినేపనే. ఇంటికి వెళ్ళేసరికి ముఖం పీక్కుపోయి, కళ్ళు గుంటలు పడి, నల్లగా తయారయ్యి నీరసంగా అయిపోతారు. ఇంటికి వెళ్ళి నాకు వేడి చేసింది. నాకు బస్సు పడలేదు లేదా కారు పడలేదని అంటారు. నేను రైల్లో మూత్రం పోసుకున్నా, అందుకే అప్పట్నుంచీ నాకు ఇన్‌ఫెక్షన్ వచ్చి మూత్రం మంటగా ఉంది అని అంటారు. ఇలా మనం చేసే తప్పులు తెలుసుకోలేక అన్నింటి మీదా నిందలు వేస్తుంటాము. బస్సు, రైలు, కారు ప్రయాణాలలో అద్దాల నుండి గాలి స్పీడ్‌గా వచ్చి మనకు తగులుతూ ఉంటుంది. ఆ గాలికి మన లోపల నీరు ఎక్కువగా (ఫ్యాన్ గాలికి ఇంట్లో నేల తరగా ఆరిపోయినట్లు) ఆవిరై పోతుంటుంది. సుమారుగా గంటకు అరగ్లాసు పైన ఖర్చు అయిపోతూ ఉంటాయి. మనం ఎక్కడ నీరు త్రాగితే మూత్రం వస్తుందోనని అసలు త్రాగం. తినేదేమో నీటి అవసరాన్ని ఎక్కువగా ఖర్చుచేసే ఆహారం. తలనొప్పులు, మాడు నొప్పులు, వేడి చేసినట్లుగా ఉండడం, గొంతు ఎండి పోవడం, గొంతు ఇన్‌ఫెక్షన్స్ ఎక్కువగా రావడం జరుగుతుంది. ఎక్కువ రోజులు ప్రయాణం చేసినపుడు తేడా రాకుండా ఉండాలంటే

**చిట్కాలు :** 1) నీటి సీసా దగ్గర ఉంచుకుని ప్రయాణం ప్రారంభించాలి. పొట్టలో ఆహారం కొంచెం ఖాళీ అయినప్పటి నుండీ నీటిని 40,50 నిమిషాలకు అరగ్లాసు లేదా ముప్పావు గ్లాసు చొప్పున త్రాగుతూ ఉంటే మీకు మూత్రం రాదు. త్రాగిన నీరు త్రాగినట్లు శరీర అవసరాలకు లోపల సరిపోతుంది. మీకు తేడాలు రాకుండా ఉంటాయి. 2) ప్రయాణంలో ఎక్కువ పండ్లను వాడు కోవడం అలవాటుగా చేసుకోండి. 3) చిల్లర తిండ్లు తిన్నా తప్పులేదు గానీ అస్తమానం అదేరంధిగా తింటే తేడాలు వస్తాయి. నీరు మిమ్మల్ని రక్షించినట్లుగా ఏదీ ప్రయాణంలో రక్షించదు కాబట్టి జాగ్రత్తగా త్రాగండి.

**10. తలనొప్పి తగ్గాలంటే :** ఎక్కువ మందిలో తరచూ తల నొప్పి వస్తూ ఉంటుంది. అందరూ నొప్పిని తగ్గించుకునే మాత్రను వేసికొని, నొప్పికి అసలు కారణాలను తగ్గించుకోరు. అందుచేతనే, సంవత్సరాలు తరిగినా తలనొప్పి మాత్రం పోదు. తలనొప్పి రావడానికి 10,12 కారణాలు ఉన్నాయి. అందరిలోనూ ఒకే కారణాల చేత రాదు. ఒక్కొక్కరి తలనొప్పికి వేరు వేరు కారణాలు కలసి ఉండి కూడా వస్తుంది. కారణాలు చూస్తే, టీ, కాఫీలు బాగా త్రాగడం వల్ల, మంచినీరు తక్కువగా త్రాగడం వల్ల, మలబద్ధకం వల్ల, గ్యాస్ ట్రబుల్ ఎక్కువగా ఉన్నందువల్ల, జీర్ణక్రియ సరిగా లేనందువల్ల, ఎప్పుడూ ముక్కురొంపలుండడం వల్ల, మెడ నొప్పిగా ఉన్నా, రక్తం తక్కువగా ఉన్నా రక్తనాళాలు తలలో సన్నగిల్లినా, కంటి చూపు సరిగా లేక పోయినా మొదలగునవి ముఖ్యం అని చెప్పవచ్చు. మనం చేసే వైద్యం ఈ కారణాలను తొలగిస్తే పూర్తిగా తలనొప్పి తగ్గిపోతుంది.

**చిట్కాలు :** 1) ప్రతిరోజూ మంచినీరును 5 లీటర్లు తప్పనిసరిగా త్రాగలి. 2) రోజూ సుఖంగా 2,3 సార్లు విరేచనం అయ్యేట్లు చూడండి. 3) ప్రతి రోజూ తప్పనిసరిగా తలస్నానం చల్లని నీటితో చేయండి. 2,3 రోజులు తలనొప్పి ఎక్కువైనా అలవాటులో తగ్గిపోతుంది. తలస్నానం వల్ల తలకు రక్తప్రసరణ బాగా జరుగుతుంది. తలలో వేడి కూడా తగ్గుతుంది. 4) ఉదయం టీ, కాఫీలను పూర్తిగా మాని తేనె నీళ్ళను గానీ, పచ్చికూరల రసాన్ని గానీ, పండ్ల రసాన్ని గానీ త్రాగండి. 5) టిఫిన్ క్రింద కేవలం మొలకలు, లేదా పండ్లను తింటే జీర్ణకోశం బాగుపడుతుంది. 6) తలనొప్పిగా ఉన్నప్పుడు పాదాలు రెండూ వేడి నీటిలో పెట్టి, తలపై తడిగుడ్డ (మాడుపై) పెట్టుకుని అలా 15 నిమిషాలు పాటు కూర్చుంటే త్వరగా ఉపశమనం వస్తుంది. 7) ఇలా చేసినా తలనొప్పి తట్టుకోలేకుండా వస్తే అప్పుడు పూర్వంలా మందు వాడుకోవచ్చు. 8,10 రోజులలో వాటి అవసరం లేకుండానే మార్పు వస్తుంది.

**11. చలికాలంలో చర్మం తెలుపు రాకూడదంటే :** చలికాలంలో అందరి చర్మం తెల్లగా, పౌడర్ ఎక్కువ రాసుకున్నట్లుగా ఉంటే కోల్డ్ క్రీములు వ్రాస్తుంటారు. చర్మం చలికాలంలో అలా కాకుండా, పగలకుండా ఉండాలంటే సబ్బులు మానాలి. చలికాలంలో అసలే చర్మం పొడిగా ఉంటుంది. సబ్బు పెట్టడం వల్ల ఇంకా పొడిగా, బిరుసుగా అవుతుంది. సబ్బులలో ఉండే కెమికల్స్, చర్మం పై పొరను పాడుచేస్తాయి. క్రొత్త పొరపుట్టకుండా పాతపొర పాడయ్యేసరికి చర్మం తెలుపుగా, పగిలి అలా తయారవుతుంది.

**చిట్కాలు :-** సబ్బులు పూర్తిగా మానాలి. స్నానం చేసే ముందు కొంచెం కొబ్బరి నూనెను శరీరమంతా రాసుకుని ఒళ్ళు రుద్దుకోవడానికి మెత్తటి టవలు తీసుకుని బాత్‌రూమ్‌కు వెళ్ళండి. శరీరాన్ని నీటితో తడిపాక, ఆ టవలును తడిపి పిండి, అప్పుడు దానితో శరీరాన్నంతా రుద్దుకోండి. మీ మురికంతా చర్మం దెబ్బతినకుండా ఆ టవలకు అవుతుంది. రుద్దడం అయ్యాక మరలా నీరు పోసుకుని పొడి టవలుతో తుడుచుకుంటే సరిపోతుంది. ఈ రకం స్నానం ప్రతిరోజూ చేస్తే చర్మం పూర్తిగా శుభ్రంగా ఉంటుంది. చర్మం నిగనిగలాడుతూ ఉంటుంది.

**12. మూత్రంలో మంట తగ్గాలంటే :-** స్త్రీలలో నీరు తక్కువగా త్రాగడం వల్ల ఎక్కువగా వస్తుంది చిక్కటిమూత్రం, పచ్చటి మూత్రం ఎక్కువ గంటలు ఆపి పొయ్యడం వల్ల, ఆ మూత్రం గాఢతకు మండుతుంది. ఎప్పుడూ మూత్రం మీ కంటికి తెల్లగా కనబడాలి. ఎప్పుడు పోసినా ధారగా రావాలి. ఎప్పుడూ మూత్రం చిక్కగా ఉండకూడదు. కంపురాకూడదు.

**చిట్కాలు :** 1) ప్రతీ రోజూ నీటిని 4,5 లీటర్లు త్రాగితే 2,3 రోజులలో మూత్రంలో మంట తగ్గుతుంది. 2) పగటి సమయంలో కూడా నీటిని టైము ప్రకారం త్రాగాల్సిందే, ఎండలో తిరిగేవారు ఇంకాస్త ఎక్కువ త్రాగుతూ ఉంటే మంట రాకుండా ఉంటుంది. 3) మంట తగ్గడానికి పంచదార నీళ్ళుగానీ, ఇతర పానీయాలు వృధా.

**13. బరువు తగ్గాలంటే :** అందరూ బరువు తగ్గాలని తిండి తగ్గించి నీరసపడి పోతారు తప్ప బరువు తగ్గరు. బరువు తగ్గాలంటే చెత్త తిండిని పూర్తిగా మాని మంచి తిండిని తింటే బరువు తగ్గి ఆరోగ్యం కూడా బాగుంటుంది.

**చిట్కాలు :** 1) బరువున్న వారికి రక్తం తక్కువగా ఉంటుంది. వచ్చికూరల రసాన్ని గ్లాసుడు త్రాగితే బరువు పెరగకుండా రక్తం పడుతుంది. 2) ఉదయం టిఫిన్ క్రింద ఇడ్లీ, దోసెలను 1,2 తినడం మాని మొలకెత్తిన విత్తనాలను బాగా ఎక్కువగా పెట్టుకుని తింటే పోషకాహార లోపాలు పోతాయి. నీరసం కూడా తగ్గుతుంది. కొబ్బరి, వేరుశెనగ పప్పులు లేకుండా మిగతా గింజలు తినవచ్చు. 3) మధ్యాహ్నం భోజనంతో అన్నాన్ని పూర్తిగా మాని రొట్టెలను 3, 4 పెట్టుకుని అందులో కూరను (ఉప్పు, నూనె లేకుండా చప్పగా) బాగా ఎక్కువగా పెట్టుకుని తినాలి. ఎంత కూర తింటే అంత క్రొవ్వు కరుగుతుంది. కూరలలో పీచు పదార్థాలు ఉండడంవల్ల బరువు పెరగకుండా క్రొవ్వు కరుగుతుంది. రొట్టె తిన్నాక కొంచెం పెరుగు తినవచ్చు. ఇక అన్నం వద్దు. 4) సాయంకాలం 5 గంటలకు ఒక గ్లాసుడు పండ్ల రసం త్రాగితే మంచి రక్తం పడుతుంది. ఆరోగ్యానికి మంచిది. పండ్లవల్ల బరువు పెరగరు. 5) సాయంకాలం 6-6.30 గంటలకల్లా భోజనం ముగించాలి. ప్రొద్దుపోయి తింటే తిన్నది క్రొవ్వుగా మారుతుంది. పెందలకడనే తింటే నిల్వఉన్న క్రొవ్వు కరుగుతుంది. 6) భోజనంలో 2,3 రొట్టెలు ఎక్కువ కూరతో పెట్టుకుని సరిపెట్టాలి. పెరుగు వద్దు. అన్నం వద్దు. 7) బరువు తగ్గడానికి రోజూ ఆసనాలు వేస్తే ఏ భాగంలో ఎక్కువ క్రొవ్వు పేరుకుంటే ఆ భాగంలో క్రొవ్వు కరగడానికి ప్రత్యేకంగా ఆసనాలు ఉంటాయి. 8) బరువు తగ్గడానికి సరైన ఆసనాలు చేస్తే నెలకు 5,6 కేజీలు తగ్గుతారు. ఆహార నియమాలు పాటిస్తూ ఆసనాలు వేస్తే మంచి ఫలితం ఉంటుంది.

**సంకలనం : సి.ఎ. గెల్లి దయాకర్**

*With Best Compliments*

**Desu Srinivas**
Executive Committee Member

**D Ranga Rao**
Executive Committee Member

VYSPRO-INDIA VYSPRO-INDIA VYSPRO-INDIA VYSPRO-INDIA VYSPRO-INDIA VYSPRO-INDIA VYSPRO-INDIA VYSPRO-INDIA

మీ ఆలోచనల నాణ్యతను బట్టి మీరు పొందే సుఖాల పరిమాణం ఉంటుంది

# VYSPRO-INDIA

VYSPRO INDIA
Regd. No. 5837 of 1998

## VYSYA PROFESSIONALS ASSOCIATION


Flat No. 101, H. No. 1-8-702/4, Vijetha Madhuram, Near Shankar Mutt, Nallakunta, Hyderabad-44, Tel: 040-2760 5490/91,
web: www.vysproindia.org, e-mail: vysproindia@rediff.com

**Dayakar Gelli** President | **Ln. G Madhu Mohan** General Secretary | **B. Srinivas** Treasurer | **R. Srinivasa Rao** Chairman - Calendar Committee

Vice Presidents: N Chandra Sekharaiah, G Venugopal ■ Joint Secretaries: S Narayana Murthy, R Srinivasa Rao


కల్యాది 5110 శాలివాహనశకం 1931 స్వస్తిశ్రీ
విరోధినామ సంవత్సర వైశాఖ శుక్ల సప్తమి శుక్రవారం
మొదలు జ్యేష్ఠ శుక్ల అష్టమి ఆదివారం వరకు
హిజిరా 1430 జుమాదిలావల్ చ 6 మొదలు జుమాదిసాని చ 7 వరకు

# 2009
## మే MAY

తిథినక్షత్రముల సమాప్తి కాలములు వర్జ్యము యొక్క ఆరంభ సమాప్తి కాలములు ఇండియన్ స్టాండర్డ్ గంటలలో చూపబడినవి. ఉ-ఉదయం, ప-పగలు, మ-మధ్యాహ్నం, సా-సాయంత్రం, రా-రాత్రి, తె-తెల్లవారుఝాము

| తేది | సూ.ఉ. | సూ.అ. | తేది | సూ.ఉ. | సూ.అ. |
|---|---|---|---|---|---|
| 1 | 5-39 | 6-15 | 15 | 5-33 | 6-19 |
| 7 | 5-37 | 6-17 | 22 | 5-31 | 6-21 |

| | | | | | |
|---|---|---|---|---|---|
| **SUN ఆది**<br>రాహు సా 4.30-6.0<br>యమ మ 12.0-1.30<br>దు సా 4.28-5.18 | **31** ౧౦<br>అష్టమి రా 12-11<br>మఘ ఉ 8-48<br>వ సా 4-27 మొ 5-59 కు | **3** ౧౩<br>నవమి మ 1-50<br>మఘ రా 12-42<br>వ మ 1-20 మొ 2-51 కు | **10** ౨౦<br>కృష్ణ పాడ్యమి ప 9-13<br>అనూరాధ రా 2-51<br>శేవ ఉ 7-07 కు | **17** ౨౭<br>అష్టమి రా 9-16<br>ధనిష్ఠ సా 5-09<br>వ రా 12-52 మొ 2-35 కు | **24** ౩<br>● అమావాస్య సా 6-15<br>కృత్తిక రా 7-18<br>వ ఉ 7-48 మొ 9-20 కు |
| **MON సోమ**<br>రాహు ఉ 7.30-9.0<br>యమ ప 10.30-12.0<br>దు ప 12.18-1.08<br>దు రా 2.25-3.10 | **పండుగలు వ్రత విశేషాలు**<br>1 కార్మికదినము, మేడే<br>4 డొల్లుకర్తరీ ప్రారంభం వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి జయంతి<br>6 పరశురామద్వాదశి గిరిజా కళ్యాణోత్సవములు 5 రోజులు<br>7 నృసింహ జయంతి మంగళగిరి, వేదాద్రి, శ్రీకాకుళంలో కళ్యాణోత్సవములు<br>9 మహావైశాఖీ, బుద్ధపూర్ణిమ సంపద్గౌరీ వ్రతము<br>11 నిజకర్తరీ ప్రారంభము కృత్తికాకార్తె మ 1-15<br>14 వృషభ సంక్రాంతి రా12-24 హరిపదపుణ్యకాలం<br>19 హనుమజ్జయంతి<br>23 మాసశివరాత్రి<br>24 భానువారామావాస్యా పద్మకయోగం<br>25 బౌద్ధ కల్కి జయంతి రోహిణికార్తె ప 10-44<br>27 రంభా తృతీయ<br>28 కర్తరీత్యాగం<br>29 తిధ్యరాశిన్ గౌరీవ్రతం | **4** ౧౪<br>దశమి ప 11-57<br>పూర్వఫల్గుణి రా 11-43<br>వ ఉ 8-23 మొ 9-55 కు | **11** ౨౧<br>విదియ ప 10-26<br>జ్యేష్ఠ తె 4-58<br>వ ఉ 8-55 మొ 10-39 కు | **18** ౨౮<br>నవమి రా 10-17<br>శతభిషం సా 6-52<br>వ రా 1-35 మొ 3-16 కు | **25** ౪<br>జ్యేష్ఠ శుక్ల పాడ్యమి సా4-11<br>రోహిణి సా6-01 వ ప10-27మొ11-58కు<br>వ రా 11-17 మొ 12-47 కు |
| **TUE మంగళ**<br>రాహు మ 3.00-4.30<br>యమ ప 9.00-10.30<br>దు ప 8.08-8.58<br>దు రా 10.40-11.25 | | **5** ౧౫<br>ఏకాదశి ప 10-22<br>ఉత్తరఫల్గుణి రా 11-16<br>వ ఉ 6-44 మొ 8-18 కు | **12** ౨౨<br>తదియ ప 12-04<br>మూల పూర్తి<br>వర్జ్యము లేదు | **19** ౨౯<br>దశమి రా 10-48<br>పూర్వాభాద్ర రా 8-06<br>వర్జ్యము లేదు | **26** ౫<br>విదియ మ 1-56<br>మృగశిర సా 4-32<br>వ రా 12-23 మొ 1-53 కు |
| **WED బుధ**<br>రాహు ప 12.00-1.30<br>యమ ఉ 7.30-9.00<br>దు ప 11.28-12.18 | | **6** ౧౬<br>ద్వాదశి ప 9-12<br>హస్త రా 10-54<br>వ ఉ 7-26 మొ 9-02 కు | **13** ౨౩<br>చవితి మ1-59 మూల ఉ7-22<br>వ ఉ 5-36 మొ 7-21 కు<br>వ సా 6-0 మొ 7-46 కు | **20** ౩౦<br>ఏకాదశి రా 10-49<br>ఉత్తరాభాద్ర రా 8-51<br>వ ఉ 6-0 మొ 7-39 కు | **27** ౬<br>తదియ ప 11-31<br>ఆర్ద్ర మ 2-54<br>వ రా 2-05 మొ 3-35 కు |
| **THU గురు**<br>రాహు మ 1.30-3.0<br>యమ ఉ 6.00-7.30<br>దు ప 9.48-10.38<br>దు రా 2.25-3.10 | | **7** ౧౭<br>త్రయోదశి ఉ8-27 చిత్ర రా11-08<br>వ ఉ 6-58 మొ 8-35 కు<br>వ తె 4-54 మొ | **14** ౨౪<br>పంచమి సా 4-01<br>పూర్వాషాఢ ప 9-59<br>వ సా 6-51 మొ 8-37 కు | **21** ౩౧<br>ద్వాదశి రా 10-20<br>రేవతి రా 9-07<br>వ ఉ 8-59 మొ 10-36 కు | **28** ౭<br>చవితి ప 9-04<br>పునర్వసు మ 1-15<br>వ రా 8-42 మొ 10-12 కు |
| **FRI శుక్ర**<br>రాహు ప 10.30-12.0<br>యమ మ 3.00-4.30<br>దు ప 8.08-8.58<br>దు రా 12.10-12.55 | శక వైశాఖ **1** ౧౧<br>వైశాఖ శుక్ల సప్తమి సా 6-17<br>పుష్యమి తె 3-25<br>వ ప 11-49 మొ 1-23 కు | **8** ౧౮<br>చతుర్దశి ఉ 8-11<br>స్వాతి రా 11-53<br>శేవ ఉ 6-33 కు | **15** ౨౫<br>షష్ఠి సా 6-01<br>ఉత్తరాషాఢ ప 12-35<br>వ సా 4-59 మొ 6-44 కు | శక జ్యేష్ఠ **22** ౧<br>త్రయోదశి రా 9-22<br>అశ్వని రా 8-55<br>వ సా 4-57 మొ 6-33 కు | **29** ౮<br>పంచమి ఉ6-37 ఉపరి షష్ఠి<br>రా3-08 పుష్యమి ప11-36<br>వ రా 11-36 మొ 1-06 కు |
| **SAT శని**<br>రాహు ప 9.00-10.30<br>యమ మ 1.30-3.00<br>దు ఉ 5.38-7.18 | **2** ౧౨<br>అష్టమి మ 3-57<br>ఆశ్లేష రా 1-58<br>వ మ 3-27 మొ 4-58 కు | ○ **9** ౧౯<br>పూర్ణిమ ఉ8-26 విశాఖ రా1-08<br>వ ఉ 5-45 మొ 7-26 కు<br>వ తె 5-25 మొ | **16** ౨౬<br>సప్తమి రా 7-50<br>శ్రవణం మ 3-01<br>వ రా 7-22 మొ 9-06 కు | **23** ౨<br>చతుర్దశి రా 7-58<br>భరణి రా 8-17<br>వ ఉ 6-16 మొ 7-50 కు | **30** ౯<br>సప్తమి రా 2-06<br>ఆశ్లేష ప 10-05<br>వ రా 9-27 మొ 10-58 కు |

98490 30308


*with best compliments from...*

# SURYACHAKRA POWER CORPORATION LIMITED

INDEPENDENT POWER PLANT AT:

**BAMBOOFLAT & PORTBLAIR, SOUTH ANDAMAN**

**TEL: 03192 258711/258787**

Regd. Office: Plot No. 1115, Road No. 54, Jubilee Hills, Hyderabad-33
Phones: 040 2355 0597/98, Fax: 040 2354 1339, Web: www.suryachakra.in, E-mail: admin@suryachakra.com

VYSPRO-INDIA VYSPRO-INDIA VYSPRO-INDIA VYSPRO-INDIA VYSPRO-INDIA

# మీ ఆరోగ్యం మీ చేతుల్లో

## సాధారణ సమస్యలు - చక్కని చిట్కాలు

**1. వడదెబ్బ తగులకూడదంటే :** ఎండలో మనం తిరిగేటప్పుడు, ఎండనుండి మన చర్మము రక్షించుకునేందుకు మన శరీరము తనలో ఉన్న నీటిని ఆవిరి చేస్తూ, చర్మాన్ని చల్లబరుచుకుంటూ ఉంటుంది. శరీరం ఈ కార్యక్రమాన్ని చేయాలంటే తన లోపల సరిపడా నీరు ఉండాలి. ఆ నీరు లేకుండా ఎండలోకి వెళ్ళే వారికి, లోపల ఉన్న నీరు కొంత చర్మానికి ఖర్చు అవ్వడంతో, శరీరంలో అవసరానికి సరిపడా నీరు తగ్గిపోతుంది. శరీరంలో నీరు తగ్గేసరికి తలకు రక్తప్రసరణ సరిగా జరగకపోవడం, అందులో నీటి శాతం తగ్గటం ఇవన్నీ కలసి తల సున్నితమైన భాగం కాబట్టి ఇక కళ్ళు తిరగటం, తూలడం మొ॥వి జరుగుతూ ఉంటాయి. రోహిణీకార్తెలలో కూడా వేడి మనల్ని ఏమీ చేయకుండా వెన్నెల్లో తిరిగినట్లుగా ఎండలలో తిరగాలంటే.

**చిట్కాలు :** 1) ఎప్పుడు బయటకు వెళ్ళినా మీ కూడా నీరు ఉంచుకుని పొట్ట ఖాళీగా ఉన్నప్పుడల్లా గంటకు 2,3 గ్లాసుల చొప్పున త్రాగుతూ ఉండాలి. 2) దాహం వేసినపుడు నీటినే త్రాగండి. తప్ప ఇతర పానీయాలు త్రాగకండి, అవి దాహాన్ని తీర్చవు. రక్తంలోనికి నీటిలా ఆ డ్రింక్స్ త్వరగా చేరవు. 3) వేసవి ఎండలో కూడా మూత్రం సాఫీగా వచ్చేటట్లు మనం నీటిని త్రాగుతూ ఉండాలి. 4) ఎండలో తిరిగేవారు తెల్లని కాటన్ బట్టలు వేసుకుంటే అవి వేడిని త్రిప్పి కొడతాయి.

**2. నీరసం తగ్గాలంటే :** ఈ రోజుల్లో 70, 80 సం॥ల వయసులో ఉన్న ముసలివారికి ఉన్న ఓపిక 40, 50 సం॥ల వయసులో ఉన్నవారికి లేదు. 40, 50 సం॥ల వారితో పోలిస్తే పెళ్ళీడుకు వచ్చిన పిల్లలకు లేదు. పెళ్ళీడు పిల్లలతో పోలిస్తే చిన్న వయసు పిల్లలు మరీ బలహీనంగా ఉంటున్నారు. ఇలా రానురాను చూస్తూ ఉంటే భవిష్యత్తులో తినే ఓపిక కూడా లేక తినిపెట్టు అనే రోజులు రాబోతున్నాయి. దీనికి కారణం బలం లేని ఆహారం తినడం. రుచికి తింటున్నారే గాని బలానికి, ఆరోగ్యానికి కాదు. రోజుకి 15,18 గం॥లు పనిచేసినా ఓపిక తగ్గకూడదంటే.

**చిట్కాలు :** 1) అన్నింటికంటే ఎక్కువ బలమైన ఆహారం కొబ్బరి. రోజుకి ఒక పచ్చి కొబ్బరికాయను పూర్తిగా ఉదయం పూట టిఫిన్‌లాగా తింటే (మొలకెత్తిన వాటితో పాటు) మంచిది. 2) ఖర్జూరం పండు చాలా ఎక్కువ శక్తిని తక్కువ టైములో అందించగలదు. రోజుకి 20 ఖర్జూరం పండల్లను ఉదయం కొబ్బరితోగాని సాయంకాలం పండ్లతో గాని కలిపి తింటే లాభం చాలా త్వరగా వస్తుంది. 3) ముడిబియ్యం అన్నం వండుకుని రెండు పూటలా తింటే 10, 15 రోజులలోనే ఓపిక పెరుగుతుంది. ఈ మూడు విషయాలు ఆచరిస్తే ఒక నెలలోనే పూర్తిగా ఓపికను, బలాన్ని సంపాదించుకోవచ్చు. 4) ఎప్పుడన్నా ఉన్నట్లుండి నీరసం వచ్చి కళ్ళు తిరిగితే అలాంటప్పుడు వెంటనే శక్తి కొరకు తేనెను 3,4 స్పూన్లు తీసుకుని మెల్లమెల్లగా నాకుతుంటే, 5,10 ని॥లోనే ఓపిక వచ్చేస్తుంది.

**3. కీళ్ళ నొప్పులు తగ్గాలంటే :** 40,50 సం॥లు రాకముందే కీళ్ళ నొప్పులు వచ్చేస్తున్నాయి. ఎందుకంటే కీళ్ళసందులో జిగురు తగ్గిపోయింది, వయసు వల్ల ఎముకలు అరిగి పోయాయి అంటున్నారు. మనం ఏ తప్పు చేసినందుకు జిగురు పోతున్నదో ఆలోచన చేయకుండా, వయసు మీద మోపుతున్నాము. మన శరీరము 100 సం॥లు పనిచేయడానికి పుడితే కీళ్ళు 40,50 సం॥లకే ఎందుకు పోతాయి. ఏనుగుకు కూడా ఆయుష్షు 100 సం॥లే. అంత బరువున్న ఏనుగుకు కీళ్ళ నొప్పులు గానీ, వాపులు గానీ, అరిగిపోవడం గానీ, జిగురు తగ్గడం గానీ ఎందుకు లేదు? ఏనుగుకి ఏది తినాలో బాగా తెలుసు. మనకు అన్నీ తినడం తెలుసు. మనం అన్నీ వండినవి తినడం వల్ల జిగురు తయారయ్యే గుణం, అరుగుదలను నివారించే గుణం శరీరానికి పూర్తిగా నశించి పోతున్నది. పైగా ఆ ఉడికిన వాటిని ఉప్పుతో తినడం వలన ఆ ఎక్కువైన ఉప్పు కీళ్ళ సందుల్లో పూర్తిగా పేరుకుని ఆ కీళ్ళను తినివేయడం, కార్టిలేజ్‌ను పాడుచేయడం జరుగుతుంది. ఆ శని అనే ఉప్పును తిన్నంత కాలం ఎవరికీ కీళ్ళు మళ్ళీ తిరిగి బాగుపడడం అనేది జరగడం లేదు. ఈ ఉప్పును మానకుండా ఎందరో ఎన్నో రకాల వైద్యాలను చేయించినా డబ్బులు పోవడమే తప్ప నొప్పులు పూర్తిగా పోయి మామూలు నడక రావడము లేదు. కీళ్ళ నొప్పులు రాకూడదన్నా, పూర్తిగా పోవాలన్నా ఉప్పును త్యాగం చేయక తప్పదు.

**చిట్కాలు :** 1) ప్రతీ రోజూ ఉదయం కాఫీలు మాని 7,8 గం॥లకు పచ్చికూరల రసం త్రాగితే అందులో ఉండే సహజ లవణాల వల్ల కీళ్ళ మధ్యలో జిగురు తయారవుతుంది. 2) ఉదయం టిఫిన్ క్రింద మొలకెత్తిన గింజలను తప్పని సరిగా తినాలి. అందులో నువ్వుల ఉండను తింటే కీళ్ళ అరుగుదలను నివారిస్తాయి. 3) మధ్యాహ్నం, సాయంకాలం భోజనంలో ఉప్పును పూర్తిగా మాని వండుకుని, ఆ కూరలను గోధుమ రొట్టెలలో పెట్టుకుని తినాలి. సాయంకాలం రొట్టెలలో ఉడికిన కూర కంటే పచ్చి కూరను తింటే మరీ మంచిది. 4) మోకాళ్ళకు నువ్వుల నూనె రాసి, వేడినీటి కాపడం 15 ని॥ల పాటు పెట్టుకొని, ఆ తరువాత మోకాళ్ళపై తడిపిన నల్లటి మట్టి (ఒండ్రు) వేసి పైన గుడ్డ చుట్టి 15, 20 ని॥లు ఉంచుకుని కడిగివేస్తే ఉపశమనం వస్తుంది. ఒండ్రుమట్టి లేని వారు తడిగుడ్డ చుట్టుకొని ఉంచుకోవచ్చు. పైన చెప్పినట్లు చేస్తే 2,3 నెలల్లో తగ్గుతాయి. ఎవరికైతే నొప్పులు వచ్చి 5,6 సం॥లు దాటుతుందో వారికి మాత్రం చాలా టైము పడుతుంది. ముదిరితే ఇలా చేసినా పూర్తి ఫలితం రాదు. అందుచేత కొంచెం ప్రారంభమైనప్పుడే మేలుకుంటే పూర్తిగా పోతాయి.

**4. నిద్ర బాగా, త్వరగా రావాలంటే :** పడుకున్నాక 1,2 గం॥లు అటు ఇటు దొర్లగా ఎప్పటికో నిద్ర పడుతుంది. అందరూ 11,12 అయితే గాని నిద్ర పోవడం లేదు. చివరకు పాలు త్రాగే చంటిపిల్లలు కూడా 11.30 గంటలకు టీవీలో అన్ని సీరియల్స్ అయ్యాక గానీ పడుకోవడం లేదు. నిద్ర అంటే పూర్తి విశ్రాంతి. విశ్రాంతి తీసుకోవాలంటే శరీరానికి అన్ని పనులు పూర్తి కావాలి. మీరు అలా అన్ని పనులు పూర్తి చేసి పడుకుంటే వెంటనే నిద్ర వస్తుంది. అలా మనం చేయడం లేదే! రాత్రి 10,11 గం॥లకు తిని పడుకొంటున్నాము. శరీరంపైకి పడుకుంటున్నది, కానీ లోపల అవయవాలన్నీ ఆ ఆహారాన్ని అరిగించే పనిలో ఉండిపోతాయి. మీరు పడుకున్నా శరీరం పనిలోనే ఉన్నది కాబట్టి మీకు వెంటనే నిద్ర రాదు. ఎందుకు రాలేదంటే అది పడుకోవాలనుకోవడం లేదు. అదే మీరు ఆమార్నాణ్ని పెందలకడనే తిని ఆహారం అరిగాక పడుకుంటే, వెంటనే మీ శరీరము, మనస్సు నిద్రలోనికి వెళతాయి. నేను చెప్పిన ఈ విషయాన్ని అందరూ ముందు ఒప్పుకోలేరు. 10 రోజులు ఆచరించి అప్పుడు చెప్పండి.

**చిట్కాలు :** 1) ప్రతి రోజు 6, 6.30 గం॥7ల కల్లా భోజనాన్ని తినిడానికి ప్రయత్నించండి. 8,10 రోజులు మాత్రం కొత్తలో రాత్రికి నిద్ర సరిగా రాకపోయినా, ఆ తరువాత మాత్రం 9,10 గం॥లకే ఆవలింతలు వచ్చి, నిద్రను ఆపుకోలేరు. 2) శరీరం బడలిక వల్ల, కాళ్ళు, పాదాలు నొప్పులు ఉండి నిద్ర రాకపోతే పాదాలను వేడినీటిలో ముంచి కూర్చీలో కూర్చోండి. ఇలా 15,20 ని॥లు ఉంచి పాదాలను తీసి చన్నీళ్ళలో కాళ్ళను కడుక్కుంటే మంచిది. 3) ఎప్పుడన్నా ఆలోచనలు ఎక్కువగా వస్తూ నిద్ర రాకపోయినా, మనస్సు బాగోపోయినా కళ్ళల్లో ఒక చుక్క తేనె వేసుకుని పడుకోండి. తేనె వల్ల కంటిలో కొద్దిగా మండుతుంది. మీ మనస్సు ఆ ఆలోచనలను, బాధలను వదిలి వెంటనే ఈ మంట మీద కొస్తుంది. 5,10 ని॥లలో మీరు అలా కంటిని గమనిస్తూ నిద్రలోనికి వెళ్ళిపోతారు. అప్పుల బాధ లెక్కువున్నాయని కంటిలో రోజూ తేనె వేసుకుని పడుకుంటే, 5,6 రోజుల తరువాత కంటికి తేనె అలవాటు అయ్యి ఇక చుర్ అనడం మానేస్తుంది. కాబట్టి అప్పుడప్పుడు వేసుకోండి, నష్టమేమి ఉండదు.

**5. డస్ట్ ఎలర్జీ పోవాలంటే :** కొందరికి ఇంట్లో నుండి బయటకు రావడంతోటే ఆ పొగకు, దుమ్ముకు తుమ్ములు రావడం, ముక్కులు బిగదీయడం, గొంతులో నుసనుసగా ఉండడం మొ॥వి వస్తాయి. కొందరికి కంటి దురదలు రావడం, ముఖం ఎరుపెక్కడం కూడా జరుగుతుంది. ఇలాంటి వారు ఆ దుమ్ముా, పొగకు వెళ్ళకుండా జాగ్రత్త పడుతూ ఉంటారు. ఇలా ఎన్నాళ్ళ పాటు దూరంగా ఉండగలంవీ. వాటిని మన శరీరం శుభ్రం చేయగలిగేట్లు మన శరిరాన్నా బాగు చేసుకోవాలి, తప్ప దూరం కావడం మార్గ కాదు. బాగా దుమ్ము, ధూళిలో తిరిగేవారు బాగానే ఉంటారు. నీడపట్టునుండి వెల్ళక వెల్ళక వెళ్లేవారికే ఇలాంటివి ఎక్కు వస్తూ ఉంటాయి. ఎవరైతే రెక్కలు బాగా కదిలే పనులు రోజూ చేస్తారో వారికి ఇలాంటివి రావు.

**చిట్కాలు :** 1) ప్రతిరోజూ త్రాగే 5 లీటర్ల నీరు గోరువెచ్చగా త్రాగడం మంచిది. 2) ప్రతి రోజు ఉదయం దీర్ఘశ్వాసల ప్రాణాయామం 20,30 ని॥ల పాటు చేస్తే ముక్కు లోపలి భాగాలలో ఉండే ఇన్‌ఫెక్షన్ లాంటిది పోతుంది. 3) ముఖానికి కొద్దిగా నూనె రాసి రోజూ ఒకసారన్నా నీటి ఆవిరి పడితే తేలిగ్గా ఉంటుంది. 4) ప్రకృతిసిద్ధమన సహజాహారాన్ని ఎక్కువగా రోజూ తినగలిగితే త్వరగా రోగనిరోధక శక్తి పెరిగి ఆ ఎలర్జీ రాకుండా కాపాడుతుంది.

**6. నడుం నొప్పి తగ్గాలంటే :** మెడదగ్గర నుండి ముడ్డి భాగం వరకూ వెన్నుపూసలు ఒకదానిపై ఒకటి పేర్చి ఉంటాయి. ఇటుకకు ఇటుకకు మధ్య సిమెంట్ పొర ఉన్నట్లే పూసకు పూసకు మధ్య ఒక మెత్తటి దిండులాంటి భాగం ఉంటుంది. దానినే డిస్క్ అంటారు. మనం బరువును పట్టుకున్నప్పుడు లేదా మోస్తునప్పుడు ఆ బరువు పూసలమీద పడకుండా పూసకు పూసకు మధ్య డిస్కులు స్ప్రింగ్ లాగా వత్తిడి తెలియకుండా మొత్తదనాన్నిస్తాయి. కారు గోతులలో వెళ్ళినా లోపలున్న వారికి కుదుపుడు తెలియకుండా స్ప్రింగ్‌లు కాపాడినట్లే డిస్కులు మన వెన్నెముకను కాపాడుతూ ఉంటాయి. ఎప్పుడూ ముందుకే వంగి కూర్చొని ఆఫీసుల్లో పని చేసుకునేవారికి, వంకరటింకరగా కూర్చునేవారికి, మెత్తటి పరుపుల మీద పడుకునే వారికి, స్కూటర్ల మీద ఎక్కువ ప్రయాణాలు చేసేవారికి ఈ డిస్కులు వత్తిడికి గురి అవుతాయి. దీని కారణంగా నడుము నొప్పి, కాలుజాలు మొదలైన ఇబ్బందులు వస్తూ ఉంటాయి. అలాగే ఎక్కువ శ్రమ చేసినపుడు నడుము కండరాలు కూడా వత్తిడికి గురి అవుతాయి. దీనివల్ల నడుము మధ్యభాగంలో నొప్పి వస్తూ ఉంటుంది. ముందుకు వంగితే ఎక్కువ అవుతూ ఉంటుంది. విశ్రాంతిలో బాగుంటుంది.

**చిట్కాలు :** 1) స్పాంజి పరుపులు మాని పలుచని బొంతలాంటి వాటిపై పడుకోవడం మంచిది. 2) నడుము భాగానికి నూనె రాసి రబ్బరు బ్యాగ్‌లో వేడినీరు పోసి రెండు పూటలా కాపడం పెట్టుకుంటే కండరాలకు ఉపశమనం కలుగుతుంది. 3) నడుమును ముందుకు వంచే పనులు మాని ఎక్కడ కూర్చున్నా నిటారుగా కూర్చుంటే మంచిది. 4) ప్రతి రోజూ కూడా నడుమును ముందుకు వంచే వ్యాయామాలు పూర్తిగా మాని, కేవలం వెనక్కివంచే ఆసనాలను మాత్రమే చేస్తే మంచిది. అవి భుజంగాసనము, ధనురాసనము, ఉష్ట్రాసనము మొ॥వి. అవకాశముంటే రెండు పూటలా వీటిని చేస్తే త్వరగా తగ్గుతుంది.

(మిగతా తరువాతి పేజీలో)

*With Best Compliments*

**CA B Srinivas**
Treasurer

**CA P Rajeswara Rao**
Immediate Past President

VYSPRO-INDIA VYSPRO-INDIA VYSPRO-INDIA VYSPRO-INDIA VYSPRO-INDIA VYSPRO-INDIA VYSPRO-INDIA VYSPRO-INDIA

ధన సంపాదించడం కష్టం, దాన్ని భద్రపరచడం మరింత కష్టం, దాన్ని వివేకంతో ఖర్చుపెట్టడం - అన్నింటిలోకి అత్యంత కష్టం

25 December 2008 13:22:33
dc150r8c

# VYSPRO-INDIA

## VYSYA PROFESSIONALS ASSOCIATION

Regd. No. 5837 of 1998

Flat No. 101, H. No. 1-8-702/4, Vijetha Madhuram, Near Shankar Mutt, Nallakunta, Hyderabad-44, Tel: 040-2760 5490/91,
web: www.vysproindia.org, e-mail: vysproindia@rediff.com

**Dayakar Gelli** President | **Ln. G Madhu Mohan** General Secretary | **B. Srinivas** Treasurer | **R. Srinivasa Rao** Chairman - Calendar Committee

Vice Presidents: N Chandra Sekharaiah, G Venugopal ■ Joint Secretaries: S Narayana Murthy, R Srinivasa Rao


కల్యాది 5110 శాలివాహనశకం 1931 స్వస్తిశ్రీ
విరోధినామ సంవత్సర జ్యేష్ఠ శుక్ల నవమి సోమవారం
మొదలు ఆషాఢ శుక్ల అష్టమి మంగళవారం వరకు
హిజిరా 1430 జుమాదిసాని చ 8 మొదలు రజబ్ చ 7 వరకు

# 2009
## జూన్ JUNE

తిథినక్షత్రముల సమాప్తి కాలములు వర్జ్యము యొక్క ఆరంభ సమాప్తి కాలములు ఇండియన్ స్టాండర్డ్ గంటలలో చూపబడినవి. ఉ-ఉదయం, ప-పగలు, మ-మధ్యాహ్నం, సా-సాయంత్రం, రా-రాత్రి, తె-తెల్లవారుఝాము

| తేది | సూ.ఉ. | సూ.అ. | తేది | సూ.ఉ. | సూ.అ. |
|---|---|---|---|---|---|
| 1 | 5-30 | 6-24 | 15 | 5-31 | 6-29 |
| 7 | 5-30 | 6-27 | 22 | 5-32 | 6-30 |

| | | | | | |
|---|---|---|---|---|---|
| **SUN ఆది**<br>రాహు సా 4.30-6.0<br>యమ మ 12.0-1.30<br>దు సా 4.33-5.24 |  | **7** ౧౭<br>❍ పూర్ణిమ రా 10-25<br>అనూరాధ ప 10-16<br>వ సా 4-20 మొ 6-04 కు | **14** ౨౪<br>షష్ఠి ప 9-06<br>శతభిషం రా 2-24<br>వ ఉ 8-19 మొ 10-02 కు | **21** ౩౧<br>త్రయోదశి ఉ6-11 ఉపరి చతుర్దశి రా3-30 రోహిణి రా2-16<br>వ సా 6-40 మొ 8-12 కు | **28** ౭<br>షష్ఠి ప 12-01<br>పూర్వఫల్గుణి మ 3-56<br>వ రా 10-54 మొ 12-27 కు |
| **MON సోమ**<br>రాహు ఉ 7.30-9.0<br>యమ ప 10.30-12.0<br>దు ప 12.19-1.10<br>దు రా 2.27-3.11 | శక జ్యేష్ఠ **1** ౧౧<br>జ్యేష్ఠ శుక్ల నవమి రా10-34<br>పూర్వఫల్గుణి ఉ 7-45<br>వ మ 2-45 మొ 4-19 కు | **8** ౧౮<br>కృష్ణ పాడ్యమి రా 11-59<br>జ్యేష్ఠ ప 12-20<br>వర్జ్యము లేదు | **15** ౨౫<br>సప్తమి ప 10-09<br>పూర్వాభాద్ర రా 3-47<br>వ ప 9-10 మొ 10-51 కు | శక ఆషాఢ **22** ౧<br>● అమావాస్య రా 1-53<br>మృగశిర రా 12-49<br>వ ఉ 7-32 మొ 9-03 కు | **29** ౮<br>సప్తమి ప 10-24<br>ఉత్తరఫల్గుణి మ 3-08<br>వ రా 11-24 మొ 12-59 కు |
| **TUE మంగళ**<br>రాహు మ 3.00-4.30<br>యమ ప 9.00-10.30<br>దు ప 8.04-8.55<br>దు రా 10.47-11.31 | **2** ౧౨<br>దశమి రా 9-21<br>ఉత్తరఫల్గుణి ఉ 7-02<br>వ మ 3-20 మొ 4-55 కు | **9** ౧౯<br>విదియ రా1-52 మూల మ2-42<br>వ ప 12-56 మొ 2-41 కు<br>వ రా 1-20 మొ 3-06 కు | **16** ౨౬<br>అష్టమి ప 10-40<br>ఉత్తరాభాద్ర తె 4-37<br>వ మ 1-43 మొ 3-22 కు | **23** ౨<br>ఆషాఢ శుక్ల పాడ్యమి రా 11-29<br>ఆర్ద్ర రా 11-14<br>వ ఉ 8-40 మొ 10-10 కు | **30** ౯<br>అష్టమి ప 9-09<br>హస్త మ 2-44<br>వ రా 10-45 మొ 12-21 కు |
| **WED బుధ**<br>రాహు ప 12.00-1.30<br>యమ ఉ 7.30-9.00<br>దు ప 11.28-12.19 | **3** ౧౩<br>ఏకాదశి రా 8-34<br>హస్త ఉ 6-44<br>వ మ 2-47 మొ 4-23 కు | **10** ౨౦<br>తదియ రా 3-52<br>పూర్వాషాఢ సా 5-17<br>వ రా 2-09 మొ 3-55 కు | **17** ౨౭<br>నవమి ప 10-42<br>రేవతి తె 5-0<br>వ సా 4-48 మొ 6-25 కు | **24** ౩<br>విదియ రా9-0 పునర్వసు రా9-35<br>వ ప 10-25 మొ 11-55 కు<br>వ తె 5-02 మొ | |
| **THU గురు**<br>రాహు మ 1.30-3.0<br>యమ ఉ 6.00-7.30<br>దు ప 9.45-10.29<br>దు రా 2.27-3.11 | **4** ౧౪<br>ద్వాదశి రా 8-16<br>చిత్ర ఉ 6-53<br>వ ప 12-37 మొ 2-15 కు | **11** ౨౧<br>చవితి పూర్తి<br>ఉత్తరాషాఢ రా 7-53<br>వ రా 12-18 మొ 2-04 కు | **18** ౨౮<br>దశమి ప 10-13<br>అశ్వని తె 4-55<br>వ రా 12-56 మొ 2-32 కు | **25** ౪<br>తదియ సా 6-33<br>పుష్యమి రా 7-56<br>శేవ ఉ 6-33 కు | |
| **FRI శుక్ర**<br>రాహు ప 10.30-12.0<br>యమ మ 3.00-4.30<br>దు ప 8.03-8.54<br>దు రా 12.15-12.59 | **5** ౧౫<br>త్రయోదశి రా 8-29<br>స్వాతి ఉ 7-30<br>వ మ 1-22 మొ 3-02 కు | **12** ౨౨<br>చవితి ఉ 5-53<br>శ్రవణం రా 10-23<br>వ రా 2-45 మొ 4-29 కు | **19** ౨౯<br>ఏకాదశి ప 9-17<br>భరణి తె 4-22<br>వ మ 2-18 మొ 3-52 కు | **26** ౫<br>చవితి సా 4-10<br>ఆశ్లేష సా 6-24<br>వ ఉ 7-55 మొ 9-25 కు | |
| **SAT శని**<br>రాహు ప 9.00-10.30<br>యమ మ 1.30-3.00<br>దు ఉ 5.30-7.12 | **6** ౧౬<br>చతుర్దశి రా 9-10<br>విశాఖ ఉ 8-39<br>వ ప 12-55 మొ 2-37 కు | **13** ౨౩<br>పంచమి ఉ 7-39<br>ధనిష్ఠ రా 12-35<br>వర్జ్యము లేదు | **20** ౩౦<br>ద్వాదశి ఉ 7-56<br>కృత్తిక రా 3-27<br>వ మ 3-55 మొ 5-28 కు | **27** ౬<br>పంచమి మ1-59 మఘ సా5-02<br>వ ఉ 5-43 మొ 7-14 కు<br>వ రా 12-40 మొ 2-12 కు | |

**పండుగలు వ్రత విశేషాలు**

2 దశపాపహరదశమి
4 రామలక్ష్మణ ద్వాదశి
కూర్మ జయంతి
7 జ్యేష్ఠపూర్ణిమ
మహాజ్యేష్ఠి
వృషభపూజ
8 మృగశిరాకార్తె ప 10-16
14 భానుషష్ఠి
15 మిథునసంక్రాంతి ప10-38
షడశీతి పుణ్యకాలం
16 త్రిలోచనవ్రతము
21 సావిత్రివ్రతము
మాసశివరాత్రి
22 సోమామావాస్య
పద్మకయోగం
ఆర్ద్రాకార్తె ప 11-17
24 జగన్నాథ రథయాత్ర
27 స్కందసంచమి
28 కూర్మషష్ఠి
భానుషష్ఠి
29 వివస్వత్సప్తమి




acp
structural glazing
spider glazing
multiwall
fabricators

ph: +91-99857 31077, 99663 34526.
fax: +91-40-6688 0832
email: arysinfra@gmail.com

arys
infrastructures
Architects & Interior Designers



RELIGARE SRL Diognostics
Clinical Reference Laboratories
Care for you. Care for accuracy

with best compliments from...

NOVA MICRO SPECIALITIES
(Authorised Collection Centre)
D. No. 1-9-1114 to 1117, Shobha Pavani Arcade, LGF 14& 19, Opp: AMS Hospital, O.U .Road
Vidyanagar, Hyderabad-500 044, Cell: 9849 000578, Tel: 2762 4180 (O)

Facilities Available
Pathology | Bio Chemistry | Micro Biology | Molecular Biology

For all your Speciality Investigations
We offer 10% Discount for Vyspro-India members only

VYSPRO-INDIA VYSPRO-INDIA VYSPRO-INDIA VYSPRO-INDIA VYSPRO-INDIA VYSPRO-INDIA VYSPRO-INDIA VYSPRO-INDIA

## నోములు - వ్రతాలు (ముందుపేజీ నుండి)

ముత్తయిదువునకు తలంటుపోసి, శక్తివుంటే భోజనంకూడా పెట్టి, ఒక క్రొత్తరవికెల గుడ్డను దక్షిణతాంబూలాలతో ఇయ్యాలి. ఇలా అయిదు సం॥రాల పాటు ప్రతీ శుక్రవారము చేసి, అనంతరం ఉద్యాపన చేసుకోవాలి. నోమినంతకాలము శుక్రవారాలు ఒంటిపూటభోజనమే చెయ్యాలి.

**ఉద్యాపన** : అయిదుగురుముత్తయిదులకు తలంట్లుపోసి, అయిదేసి రవికల గుడ్డలనిచ్చి, పిండివంటలతో భోజనాలు పెట్టి, దక్షిణతాంబూలాలతో వాయనదానమిచ్చి సత్కరించాలి.

**వ్రత ఫలితం** : అష్టఐశ్వర్యాలు ప్రాప్తించును.

**శ్రావణ మంగళవారం : విధానం** : నోము పట్టిన మొదటి సంవత్సరం అయిదుగురు ముత్తయిదులనీ, రెండవ సంవత్సరం పదిమందినీ, మూడోవ యేట పదిహేనుమందినీ, నాలుగో యేట ఇరవైమందినీ, అయిదవ సంవత్సరం ఇరవై అయిదుమంది ముత్తయిదులనూ పిలిచి, పసుపురాసి, బొట్టు పెట్టి, కాటుకిచ్చి, శనగలూ కొబ్బరీ వగైరా వాయనమివ్వాలి. అయిదేళ్ళ తర్వాత ఉద్యాపన.

ఉద్యాపన :- అయిదేళ్ళయ్యాక ముప్ఫయి మూడు జతల అరిసెలనొక క్రొత్తకుండలో పెట్టి, ఆపైన క్రొత్త రవికెల గుడ్డతో వాసెనగట్టి మట్టెలూ మంగళసూత్రాలూ వగైరా మంగళాభరణాలతో పెండ్లి కూతురుకు వాయనమియ్యాలి. పద్ధతిలోపించినా వ్రత ఫలితం లోపించదు.

**వ్రత ఫలితం** : తరగని సిరులు, చెరగని సౌభాగ్యాలు, చెప్పలేనంతకాలం సుఖసౌఖ్యాలు ప్రాప్తించును.

**పదహారు కుడుములతద్ది : విధానం** : ప్రతీసంవత్సరం భాద్రపదశుద్ధతదియ (తెల్లవారితే వినాయక చవితి) నాడు ఉదయమే తలంటుకుని, 256 బిళ్లకుడుములను చేయవలెను. పదహారు క్రొత్తచేటలను తెచ్చి, ఒక్కొక్కచేటలో 16 బిళ్లకుడుములు, 16 నల్లపూసలు, 16 లక్కజోళ్ళు, 16 తాంబూలములు, 16 డబ్బులు దక్షిణ, ఒక్కొక్క రవికెలగుడ్డవుంచి 16గురు ముత్తయిదువులకు వాయనమిచ్చి 16 ముంత (పిడత)ల చల్ల (మజ్జిగ) దాహమీయవలెను. ఇట్లు ప్రతియేట చేసుకోవలెను.

**ఉద్యాపన** : దీనికి ఉద్యాపనమనేది ఏదీ లేదు. కాని - శ్రీమతి తుర్లపాటి జానకీరామనాథం (80) గారు మాత్రం ఉద్యాపన చెప్పారు. వారికథనం ప్రకారం. ప్రతీభాద్రపదశుద్ధవిదియనాడూ ఒకచేటలో 16 భిళ్లకుడుములు, 1లక్కజోడు, 1నల్లపూసల కోవ, 1రవికెలగుడ్డ 1 తాంబూలం, 1 కాసుదక్షిణ వుంచి 1 ముత్తయిదువకు వాయనదానమిచ్చి 1 ముంత (పిడత) మజ్జిగ (చల్ల) దాహమివ్వాలి. ఇలా 16 సంవత్సరాలు చెయ్యాలి. 16వ సం॥రం 116 గురు ముత్తయిదువలకు వాయన దానాలీయాలి. అదే ఉద్యాపన.

**వ్రత ఫలితం** : అఖండ ఐశ్వర్యాలు సిద్ధించును.

**లక్షవత్తుల నోము : విధానం** : చాతుర్మాస్యాలలో విశేషఫలప్రదం. ఉదయం నిత్యకృత్యాదులు ముగిశాక పంచగవ్యప్రాశనం చేయాలి. పుణ్యాహవచనం, తర్పణ చెయ్యాలి. అనంతరం గుహ్యాసూక్తప్రకారం 1000 నారాయణగాయత్రి, పరమాన్నం, నెయ్యితో హోమం చెయ్యాలి. నాలుగు మూలలున్న వేదికచేసి గోమయంతో అలికి మధ్యలో పంచరంగులతో అష్టదళపద్మాన్నివేసి, చెఱకుగడలతో చాందినీకట్టి, వాటి మధ్య దివ్యవస్త్రం పరచి, అయిదుకుంచాల బియ్యంపోసి, మధ్యలో పంచపల్లవ శోభితమైన కలశం స్థాపించాలి. వస్త్రం మీద లక్ష్మీనారాయణ ప్రతిమను అవాహనం చేయాలి. 33 కలశాలుంచాలి. ప్రతిమలుంచాలి. ఇంద్రాద్యష్టదిక్పాలక సహితంగా అవాహనం చెయ్యాలి. షోడశోపచారాలా లక్ష్మీనారాయణుల్ని అర్చించాలి. లక్షవత్తులతో అవునేతితో దీపారాధన చెయ్యాలి. రాత్రంతా జాగారముండాలి. 30 పలాల ఎత్తుగల కంచుగిన్నెనిండా అవునెయ్యిపోసి బండారపువత్తినీ - వెండి వత్తినీ - ప్రత్తివత్తినీ ఉంచి మహాదీపారాధనం చెయ్యాలి. భార్య బ్రతికివున్నవాడూ - భార్యను వదిలివేయనివాడూ భార్యచేత వదిలి పెట్టబడనివాడూ - దరిద్రుడూ - సంతానాది కుటుంబవంతుడూ శాంతుడూ - మంచిసంతానంగలవాడూ - చదువుకున్నవాడూ అయిన బ్రాహ్మణుడికి - వస్త్రసహితమైన మంటపాన్ని దానమివ్వాలి. బ్రహ్మకు బ్రహ్మకలశాన్నిచ్చి - తక్కినవాటిని తక్కిన ఋత్వికులకు యివ్వాలి. శాస్త్రంలో విషయాలన్నీ నిక్కచ్చిగానే వున్నప్పటికీ కూడా - ఒకదాని తర్వాత ఒకటి క్రమంగా వుండవు. వాటిని వ్రతాచారణతో క్రమబద్ధంచేసుకుని పాటించాలి. ఋషిపంచమికి చేసే విధానమంతా ఈ నోముకు పాటించాలి. కొందరు దీనిని ఋషిపంచమి నోముకు ఉద్యాపనంగా కూడా చేస్తున్నారు.

**వ్రత ఫలితం** : దోషాలనుంచి విముక్తి.

**గుమ్మడి గౌరి నోము** : ఒకానొక బ్రాహ్మణుడు తన కుమారుడికి యౌవనములోనే మరణముండటాన్నీ అనిమిత్తముగా తనకు నిత్యక్షోభ వుండటాన్నీ ముందే తెలుసుకుని, తనకొడుకుకు ప్రాణగండం తప్పించగల గొప్పజాతకురాలిని చూసి - ఆమెను కోడలిగా తెచ్చుకొనెను. ఇంతలోనే కొడుకుకు మరణమాసన్నమయినందున - ఆ విషయం కోడలికి చెప్పి " నీభర్తని రక్షించుకో" మన్నాడు. ఆమె ఆలోచించి భర్తను తీసుకుని అడవులలోనికి వెళ్లిపోయింది. అక్కడ పార్వతి వృద్ధ స్త్రీరూపంలో కనిపించి, వివరాలు తెలుసుకుని - "గుమ్మడిగౌరినోముపడితే - నీమగడికి గండం గడుస్తుందే అమ్మడూ!" అని చెప్పింది.

తక్షణమే ఆయువతి అడవిలోనే 3 గుమ్మడికాయలుతెచ్చి, తమవెంట తెచ్చుకున్న సరంజామాలో వున్న 1 క్రొత్తరవికెలగుడ్డ, పసుపుకుంకాలూ తీసుకుని - వృద్ధస్త్రీని చూసి - "అవ్వా! గౌరీదేవిలా కనిపిస్తున్నావు ఈ గుమ్మడిగౌరీ నోము వాయనాన్ని నువ్వే తీసుకుని, నాకు అయిదవతనాన్ని ప్రసాదించు" అని ప్రార్థించింది. అదిమొదలు, అందరూ ఆ నోముపట్టి - దీర్ఘ సుమంగళులుగా జీవించారు.

**విధానం** : పై కథచెప్పుకుని, అక్షింతలువేసుకుని - కథలోచెప్పిన వస్తువులను, ఒకపండును ముత్తయిదువకు దక్షిణతాంబూలాలతో వాయన దానమిచ్చి ఆమె ఆశీర్వచనాలను పొందాలి. ఉద్యాపన లేదు. అవకాశమున్నప్పుడల్లా యీనోము చేసుకుంటూ వుండవచ్చును.

**వ్రత ఫలితం** : సకల సౌభాగ్యాలు, అష్టఐశ్వర్యాలు సిద్ధించును.

**గ్రామకుంకుమ నోము: విధానం** : 750గ్రా॥ కుంకుమ, అంతేపరిమాణం పసుపు, సరిపడా పండ్లూ, తీసుకుని నాలుగుదిక్కులా అంతటా పంచిపెట్టాలి.

**ఉద్యాపన** : దీనికి ఉద్యాపన లేదు. అవకాశమున్నప్పుడూ, నోము నోచుకోవాలనిపించినప్పుడూ ఎప్పుడైనా - ఎన్నిసార్లయినా నోచుకోవచ్చును.

**వ్రత ఫలితం** : ఈ వ్రతము ఆచరించిన స్త్రీలకు నిత్య సుమంగళీ, సౌభాగ్యాలు సిద్దించును.

**- శ్రీమతి యస్. వరలక్ష్మి**
హైదరాబాద్

---

### తెలుగు నెలలు, ఋతువులు

| | | |
|---|---|---|
| చైత్ర, వైశాఖములు | వసంత ఋతువు | వేసవి కాలము |
| జేష్ఠ, ఆషాఢములు | గ్రీశ్మ ఋతువు | |
| శ్రావణ, బాద్రపదములు | వర్ష ఋతువు | వర్షాకాలము |
| ఆశ్వీయుజ, కార్తీకములు | శరదృతువు | |
| మృగశిర, పుష్యములు | హేమంత ఋతువు | చలికాలము |
| మాఘం, ఫాల్గునములు | శిశిర ఋతువు | |

| తెలుగు నెలలు | ఇంగ్లీష్ నెలలు |
|---|---|
| చైత్రము | జనవరి |
| వైశాఖము | ఫిబ్రవరి |
| జేష్ఠము- | మార్చి |
| ఆషాడము | ఏప్రిల్ |
| శ్రావణము | మే |
| భాద్రపదము | జూన్ |
| ఆశ్వీజము | జూలై |
| కార్తీకము | ఆగష్టు |
| మార్గశిరము | సెప్టెంబర్ |
| పుష్యము | అక్టోబర్ |
| మాఘము | నవంబర్ |
| ఫాల్గునము | డిశంబర్ |

### తెలుగు సంవత్సరములు

| | | | | |
|---|---|---|---|---|
| 1. ప్రభవ | 2. విభవ | 3. శుక్ల | 4. ప్రమోదూత | 5. ప్రజోత్పత్తి |
| 6. అంగీరస | 7. శ్రీముఖ | 8. భవ | 9. యువ | 10. దాత |
| 11. ఈశ్వర | 12. బహుధాన్య | 13. ప్రమాధి | 14. విక్రమ | 15. వృషభ |
| 16. చిత్రభాను | 17. స్వభాను | 18. తారణ | 19. పార్థివ | 20. వ్యయ |
| 21. సర్వజిత్తు | 22. సర్వధారి | 23. విరోధి | 24. వికృతి | 25. ఖర |
| 26. నందన | 27. విజయ | 28. జయ | 29. మన్మధ | 30. ధుర్మిఖి |
| 31. హేవళంబి | 32. విళంబి | 33. వికారి | 34. శార్వరి | 35. ప్లవ |
| 36. శుభకృతు | 37. శోభకృతు | 38. క్రోధి | 39. విశ్వావసు | 40. పరాభవ |
| 41. ప్లవంగ | 42. కీలక | 43. సౌమ్య | 44. సాధారణ | 45. విరోధికృతు |
| 46. పరీధాని | 47. ప్రమాధీచ | 48. ఆనంద | 49. రాక్షస | 50 నళ |
| 51. పింగళ | 52. కాళయుక్తి | 53. సిద్దార్థి | 54. రౌద్రి | 55. దుర్మతి |
| 56. దుదుంబి | 57. రుధిరోద్గారి | 58. రక్తాక్షి | 59. క్రోధన | 60. అక్షయ |

ఈ అరవై సంవత్సరములు గడచిన వెనక తిరిగి యివియే వచ్చు చుండును.

**సంకలనం : శ్రీమతి కూర చిదంబరం**
హైదరాబాద్

*With Best Compliments*

**CA S Narayana Murthy**
Joint Secretary - I

**R Srinivasa Rao**
Joint Secretary - II

VYSPRO-INDIA VYSPRO-INDIA VYSPRO-INDIA VYSPRO-INDIA VYSPRO-INDIA VYSPRO-INDIA VYSPRO-INDIA VYSPRO-INDIA

25 December 2008 13:22:32
clc150f6c

# VYSPRO-INDIA

VYSYA PROFESSIONALS ASSOCIATION

Regd. No. 5837 of 1998

Flat No. 101, H. No. 1-8-702/4, Vijetha Madhuram, Near Shankar Mutt, Nallakunta, Hyderabad-44, Tel: 040-2760 5490/91,
web: www.vysproindia.org, e-mail: vysproindia@rediff.com

**Dayakar Gelli** President | **Ln. G Madhu Mohan** General Secretary | **B. Srinivas** Treasurer | **R. Srinivasa Rao** Chairman - Calendar Committee

Vice Presidents: N Chandra Sekharaiah, G Venugopal ■ Joint Secretaries: S Narayana Murthy, R Srinivasa Rao


కల్యాది 5110 శాలివాహనశకం 1931 స్వస్తిశ్రీ
విరోధినామ సంవత్సర ఆషాఢ శుక్ల నవమి బుధవారం
మొదలు శ్రావణ శుక్ల దశమి శుక్రవారం వరకు
హిజిరా 1430 రజబ్ చ 8 మొదలు షాబాన్ చ 9 వరకు

## 2009
## జులై JULY

తిథినక్షత్రముల సమాప్తి కాలములు వర్జ్యము యొక్క ఆరంభ సమాప్తి కాలములు ఇండియన్ స్టాండర్డ్ గంటలలో చూపబడినవి. ఉ-ఉదయం, ప-పగలు, మ-మధ్యాహ్నం, సా-సాయంత్రం, రా-రాత్రి, తె-తెల్లవారుఝాము

| తేది | సూ.ఉ. | సూ.అ. | తేది | సూ.ఉ. | సూ.అ. |
|---|---|---|---|---|---|
| 1 | 5-34 | 6-32 | 15 | 5-39 | 6-33 |
| 7 | 5-36 | 6-32 | 22 | 5-40 | 6-33 |

**పండుగలు వ్రత విశేషాలు**

3 తొలిఏకాదశి, శయనైకాదశి గోపద్మవ్రతారంభం
4 శాక వ్రతారంభం వాసుదేవ ద్వాదశి
6 పునర్వసుకార్తె మ 1-03 పవిత్రారోపణ హజరత్ అలీ జన్మదినం
7 వ్యాసపూర్ణిమ, ఆషాఢపూర్ణిమ గురుపూర్ణిమ చాతుర్మాస్య దీక్షారంభం
9 చాతుర్మాస్యద్వితీయ
12 సికింద్రాబాద్ మహంకాళి జాతర
15 రుద్రసావర్ణికామన్వాది
16 కర్కాటక సంక్రాంతి రా2-18 దక్షిణాయన పుణ్యకాలం
20 మాసశివరాత్రి, షాబిమిరజ్ పుష్యమికార్తె మ 2-36

| | | | | | |
|---|---|---|---|---|---|
| **SUN ఆది**<br>రాహు సా 4.30-6.0<br>యమ మ 12.0-1.30<br>దు సా 4.51-5.43 | (పండుగలు వ్రత విశేషాలు) | **5** ౧౪<br>త్రయోదశి ప 9-56<br>జ్యేష్ఠ రా 7-48<br>వర్జ్యము లేదు | **12** ౨౧<br>పంచమి రా 9-42<br>శతభిషం ప 10-0<br>వ సా 4-47 మొ 6-28 కు | **19** ౨౮<br>ద్వాదశి మ 3-53<br>రోహిణి ప 10-31<br>వ మ 3-48 మొ 5-19 కు | **26** ౫<br>పంచమి రా 10-03<br>ఉత్తరఫల్గుణి రా 11-11<br>వ ఉ 7-01 మొ 8-34 కు |
| **MON సోమ**<br>రాహు ఉ 7.30-9.0<br>యమ ప 10.30-12.0<br>దు ప 12.31-1.23<br>దు రా 2.36-3.20 | (పండుగలు వ్రత విశేషాలు) | **6** ౧౫<br>చతుర్దశి ప 11-29<br>మూల రా 10-06<br>వ రా 8-20 మొ 10-05 కు | **13** ౨౨<br>షష్ఠి రా 10-15<br>పూర్వాభాద్ర ప 11-28<br>వ రా 9-27 మొ 11-07 కు | **20** ౨౯<br>త్రయోదశి మ 1-38<br>మృగశిర ప 9-06<br>వ సా 4-58 మొ 6-28 కు | **27** ౬<br>షష్ఠి రా 8-45<br>హస్త రా 10-42<br>వ ఉ 7-25 మొ 8-59 కు |
| **TUE మంగళ**<br>రాహు మ 3.00-4.30<br>యమ ప 9.00-10.30<br>దు ప 8.11-9.03<br>దు రా 10.56-11.48 | (పండుగలు వ్రత విశేషాలు) | **7** ౧౬<br>◯ పూర్ణిమ మ 1-21<br>పూర్వాషాఢ రా 12-39<br>వ ఉ 7-43 మొ 9-29 కు | **14** ౨౩<br>సప్తమి రా 10-17<br>ఉత్తరాభాద్ర ప 12-27<br>వ రా 12-41 మొ 2-18 కు | **21** ౩౦<br>చతుర్దశి ప 11-13<br>ఆర్ద్ర ఉ 7-33<br>వ సా 6-44 మొ 8-14 కు | **28** ౭<br>సప్తమి రా7-56 చిత్ర రా10-39<br>వ ఉ 6-42 మొ 8-12 కు<br>వ తె 4-20 మొ |
| **WED బుధ**<br>రాహు ప 12.00-1.30<br>యమ ఉ 7.30-9.00<br>దు ప 11.39-12.31 | శక ఆషాఢ **1** ౧౦<br>ఆషాఢ శుక్ల నవమి ఉ8-18<br>చిత్ర మ 2-47<br>వ రా 8-30 మొ 10-08 కు | **8** ౧౭<br>కృష్ణ పాడ్యమి మ 3-20<br>ఉత్తరాషాఢ రా 3-18<br>వ ప 9-32 మొ 11-18 కు | **15** ౨౪<br>అష్టమి రా 9-52<br>రేవతి ప 12-56<br>వర్జ్యము లేదు | **• 22** ౩౧<br>అమావాస్య ఉ8-44 పునర్వసు ఉ5-54 ఉపరి పుష్యమి తె4-0<br>వ మ 1-06 మొ 2-36 కు | **29** ౮<br>అష్టమి రా 7-32<br>స్వాతి రా 11-03<br>శేవ ఉ5-57కు వ తె4-51మొ |
| **THU గురు**<br>రాహు మ 1.30-3.0<br>యమ ఉ 6.00-7.30<br>దు ప 9.55-10.47<br>దు రా 2.36-3.20 | **2** ౧౧<br>దశమి ఉ 7-57<br>స్వాతి మ 3-17<br>వ రా 9-07 మొ 10-47 కు | **9** ౧౮<br>విదియ సా 5-20<br>శ్రవణం పూర్తి<br>వ ఉ 7-43 మొ 9-29 కు | **16** ౨౫<br>నవమి రా8-57 అశ్వని ప12-56<br>వ ఉ 8-56 మొ 10-32 కు<br>వ రా 10-22 మొ 11-57 కు | శక శ్రావణ **23** ౧<br>శ్రావణ శుక్ల పాడ్యమి ఉ 6-17<br>ఉపరి విదియ రా3-54 ఆశ్లేష రా2-39<br>వ సా 4-05 మొ 5-36 కు | **30** ౯<br>నవమి రా 7-40<br>విశాఖ రా 11-57<br>శేవ ఉ6-30కు వ తె4-10మొ |
| **FRI శుక్ర**<br>రాహు ప 10.30-12.0<br>యమ మ 3.00-4.30<br>దు ప 8.11-9.03<br>దు రా 12.24-1.08 | **3** ౧౨<br>ఏకాదశి ఉ 8-06<br>విశాఖ సా 4-19<br>వ రా 8-34 మొ 10-04 కు | **10** ౧౯<br>తదియ రా 7-08<br>శ్రవణం ఉ 5-49<br>వ ప 10-11 మొ 11-56 కు | **17** ౨౬<br>దశమి రా 7-36<br>భరణి ప 12-31<br>వ రా 12-06 మొ 1-39 కు | **24** ౨<br>తదియ రా 1-41<br>మఘ రా 1-14<br>వ మ 1-57 మొ 3-28 కు | **31** ౧౦<br>దశమి రా 8-18<br>అనూరాధ రా 1-20<br>శేవ ఉ 5-51 కు |
| **SAT శని**<br>రాహు ప 9.00-10.30<br>యమ మ 1.30-3.00<br>దు ఉ 5.35-7.19 | **4** ౧౩<br>ద్వాదశి ఉ 8-47<br>అనూరాధ సా 5-50<br>వ రా 11-53 మొ 1-36 కు | **11** ౨౦<br>చవితి రా 8-37<br>ధనిష్ఠ ఉ 8-06<br>వ మ 3-51 మొ 5-34 కు | **18** ౨౭<br>ఏకాదశి సా 5-53<br>కృత్తిక ప 11-40<br>వ రా 2-54 మొ 4-26 కు | **25** ౩<br>చవితి రా 11-43<br>పూర్వఫల్గుణి రా 12-04<br>వ ఉ 8-52 మొ 10-24 కు | 21 కృష్ణాంగారక చతుర్దశి<br>22 శ్రీ జ్యోతిర్భీమేశ్వరవ్రతం సూర్యగ్రహణం<br>26 నాగపంచమి<br>28 శ్రావణమంగళగౌరీవ్రతారంభం<br>31 వరలక్ష్మీవ్రతం |

98490 30308


With Best Compliments from...

An ISO 9001-2000 Company



**Vishwanath Projects Ltd & Vishwanath Transformers Ltd**

3-5-874/A, 4rth Floor, RK Vipanchi Estates, Hyderguda, Hyderabad, Tel: 2321 1660, 2321 1661

# నోములు - వత్రాలు

అత్యంత వేగంగా మారుతున్న ఈ యుగకాలగమన వేగంలో మన సాంప్రదాయాల్ని మధుర స్మృతులుగా భద్రపరచుకోవటం ముఖ్యం. అందరికీ, ఆనందాన్ని, ఆరోగ్యాన్ని, అఖండమైన అయిదవతనాన్ని సమస్త మంగళాలను ప్రసాదించేవే వ్రతాలు. ఒక్కో కోరిక తీరటానికి ఒక్కో వ్రతం ఏర్పరిచారు పెద్దలు. మనం కంప్యూటర్ యుగంలో ఉన్నప్పటికీ కూడా పోష్ బంగళాలో తులసి కోటలుంటున్నాయి. ఇనపపెట్టెల్లో లక్ష్మీదేవి పటాలు పెడ్తూ అగరొత్తులు ఇంకా వెలిగిస్తూనే ఉన్నాము.
ఆచరించే ప్రతీ నోము, వ్రతం, దీక్ష వెనుక ఎంతో ఆధ్యాత్మికత, ఆరోగ్యం ఉంది. కొన్ని ప్రముఖమైన వాటిని ఆచరించడానికి వీలుగా క్రింద ఇవ్వబడ్డాయి.

**రథ సప్తమి వ్రతం :** *విధానం* : మాఘశుద్ధ సప్తమీనాడు ఉదయమే - తలపై జిల్లేడాకులూ, రేగి పళ్ళు వుంచుకొని - నదీస్నానం చేసి, చేరువనున్న సూర్యదేవాలయానికి వెళ్ళి అర్చనలు చేయించుకోవాలి. స్థితిమంతులు - సూర్యుడి విగ్రహాన్ని చేయించి - ఇంటివద్దనే ఆరాధించుకోవచ్చును. దీనికి ఉద్యాపనమంటూ లేదు. నిత్యజీవితంలో ప్రతీయేటా ఆచరించదగినది.
*వ్రత ఫలితం* : సర్వపాప వినాశిని, అన్ని రోగాలను హరిస్తుంది. ఇష్టకామ్యాలను తీరుస్తుంది. అష్టఐశ్వర్యములను చేకూర్చును.

**నందికేశుడి నోము:** *విధానం* : ఒక మంచిరోజున వ్రతమహ్మాత్య కథచెప్పుకుని అక్షింతలు వేసుకోవాలి. అర్థబలం, అంగబలం వున్నవాళ్ళు ఒకేరోజున తొమ్మిది పదార్థాలనూ - 1. ఉండ్రాళ్ళు, 2. శనగలు, 3. గారెలు, 4. అట్లు, 5. చలిమిడి, 6. పాయసము, 7. అప్పములు, 8. చిమ్మిలి, 9. పులగం ఒక్కొక్కటి అయిదేసి మానికల ప్రమాణంగల దినుసులతో చేసి నివేదనలు చెల్లించాలి. లేదా, ఒక నెలలోగాని, సంవత్సరంలోగాని యధాశక్తి నివేదించి చెల్లించాలి. అన్నీ పూర్తయిన తర్వాత ఉద్యాపన చేసుకోవాలి.
*ఉద్యాపన* : అయిదుమానికెల బియ్యం - పెసరపప్పు అత్తెసరుపెట్టి, అయిదుమూరల అంగవస్త్రాన్ని చుట్టబెట్టి, బెల్లం - నెయ్యి - బంగారు నంది విగ్రహం - యధాశక్తి దక్షిణతాంబూలాలతో వాయనమివ్వాలి. అయితే, యిందులో కొన్ని ఆచార భేదాలున్నాయి. ఎవరెవరి ఆనవాయితీ ప్రకారం వారు చేసుకోవడం ఉత్తమం.
*వ్రత ఫలితం* : సంపదలు అనుగ్రహిస్తుంది. ఆధిపత్యం కలుగుతుంది.

**అనంతపద్మనాభవ్రతం :** *విధానం* : దీనిని 14సం॥లు చేయాలి. ప్రతియేటా భాద్రపదశుద్ధచతుర్దశినాడు నదీస్నానం చేసి నదీతీరంలో ఆచరించాలి. పూజాస్థలాన్ని గోమయంతో అలికించి సర్వతో భద్రమండలంచేసి, దుద్దుతోకూడిన అష్టదళపద్మాన్ని నిర్మించి, దానిచుట్టూ తెల్లబియ్యం పిండితోనూ, పంచవన్నెలతోనూ ముగ్గులు పెట్టించి, మండలానికి కుడిని కలశం పెట్టాలి. కలశంముందు 14 ముడులు గలిగిన గట్టితోరాన్ని కుంకుమలో తడిపివుంచాలి. మధ్యలో దర్భలతో చేసిన అనంతుడి ప్రతిమను స్థాపించాలి. అది ఏడుపడగల శేషువు మీద శయనించినట్లుండాలి. పచ్చని కన్నులుండాలి. నాలుగుచేతులుండాలి. కుడివైపు పైచేతిలో శంఖం, క్రింది చేతిలో పద్మం - ఎడంవైపు ఎగువచేతిలో చక్రం, దిగువచేతిలో గద - వుండాలి. కలశ - మండల - ప్రతిమలు - మూడింటా స్వామిని పూజించాలి. 14 రకాల ఉపచారాలతో పూజించి, 14 రకాల నైవేద్యాలుంచాలి. 500 గ్రా॥లు గోధుమపిండిలో తగినంతబెల్లం కలిపి 28 అతిరసాలు (అరిసెలు) చేసి - అందులోసగం (14) బ్రాహ్మణునికివాయన దానమిచ్చి, తక్కినవి తాము బంధుసమేతంగా భుజించాలి. అనంతరం పూజలోపెట్టిన తోరం తీసి కట్టుకోవాలి. పూజలో అన్నీ 14 సంఖ్యలోనే వుండాలి.
*ఉద్యాపన* : పై విధంగా 14 సం॥లు పూజించాక ఉద్యాపనచేసుకోవాలి. అదికూడా వ్రతంమాదిరే. ఉద్యాపనాన్ని సంకల్పించుకోవాలి. (అనంతపూజకుముందు యమునా పూజముఖ్యం)
*వ్రత ఫలితం* : కష్టాలు దూరం అవుతాయి. ఇష్టాలు సిద్ధిస్తాయి. కుటుంబ సభ్యుల శ్రేయస్సు వృద్ధి అవుతుంది.

**అట్లతద్ది:** *విధానం* : ఆశ్వీయుజ బహుళ తదియ నాడు రాత్రి నాలుగవ ఝామములోనే నిద్రలేచి కాలకృత్యాదులన్నీ తీర్చుకోవాలి. ఆరాత్రి చంద్రోదయమయ్యే వరకూ కటికోపవాస ముండి, చంద్రదర్శనమైన తర్వాత, శుచిస్నాతలై అట్లు వేసి - గౌరిదేవికి పదట్లు నైవేద్యం పెట్టి, ఒక ముత్తయిదువుకు పదట్లు వాయనమిచ్చి, కథ చెప్పుకుని, అక్షతలు వేసుకుని, అనంతరమే భోజనం చెయ్యాలి. ఇలా పది సంవత్సరాలు చేసుకుని, తదుపరిని ఉద్యాపన చేసుకోవాలి.
*ఉద్యాపన* : పదిమంది ముత్తయిదువలకు - ఒక్కొక్కళ్ళకు - 1 నల్లపూసలకోవ, లక్కజోళ్ళు 1 రవికెల గుడ్డ, దక్షిణ తాంబూలములతో కలిపి పదేసి అట్లు చొప్పున వాయనమిచ్చి, వారికి భోజనాలు పెట్టి, ఆశీస్సులు తీసుకోవాలి. (దీనినే చంద్రోదయ గౌరీవ్రతమని కూడా అంటారు.)
*వ్రత ఫలితం* : ఈ వ్రతం ఆచరించిన కన్యలకు త్వరలో వివాహం జరిగి మంచి భర్త దొరుకుతాడు

**చిక్కుళ్ళ గౌరి నోము**

"అయిన బిడ్డలనెడబాయకుండా - కడుపు చలవను కడబెట్టకుండా
కాంతుని ఎడబాటు కలుగనీకుండా - కరుణించవే తల్లి చిక్కుళ్ళగౌరి
ఏడాది నేను నీనోమునోచేను - వెండి బంగరు పూలు వాయనమిచ్చేను
చిక్కుల్లు తొలగించు చిక్కుళ్ళగౌరీ - సిరిసంపదలనీవె చిక్కుళ్ళగౌరీ॥"

*విధానం* : ప్రతిరోజూ ఉదయం పైపాట పాడుకుని, అక్షింతలు వేసుకోవాలి. సంవత్సరాంతాన ఉద్యాపన చేసుకొవాలి.
*ఉద్యాపన* : ఒక బంగారు చిక్కుడు పువ్వు, వెండిచిక్కుడుపువ్వు చేయించి వుంచుకోవాలి. మంచిరోజున ఒక ముత్తయిదువను పిలుచుకొచ్చి, తలంటుపోసి 1 క్రొత్తచీర, రవికె కట్టించి, పిండివంటలతో తృప్తిగా భోజనం పెట్టి, అనంతరం - మరో క్రొత్తచీర, 1 రవికెలగుడ్డ, వెండీ - బంగారు చిక్కుడు పువ్వులు, 1. మామూలు చిక్కుడుపువ్వు - దక్షిణతాంబూలాలతో సహా ఆమెకు వాయనదానమిచ్చి - దీవెనలు పొందాలి.
*వ్రత ఫలితం* : జీవితంలో చిక్కులు తొలగి, సిరి సంపదలు చేకూరును.

**కేదారేశ్వర నోము :** *విధానం* : ఇరవయ్యొక్కపేటల పట్టుదారాన్నిగాని, నూలుదారాన్ని గాని, తోరంగా కట్టుకోవాలి. 21 మంది బ్రాహ్మణుల్ని పూజించాలి. అనంతరం కలశంలోకీ - ప్రతిమలోకీ కేదారేశుణ్ని అవాహన చెయ్యాలి. 21 ఉపచారాలతో పూజ చేయాలి. గోధుమ పిండితో చేసిన నేతిఅతిరసాలు 21, పాలు, పెరుగు, నెయ్యి, తేనె వివిధ శాకాలూ, 21 రకాల పళ్ళూ నివేదించాలి.
*ఉద్యాపన* : ఆదికాలంలో పార్వతీదేవి ఉద్యాపన చేసుకుందని చెప్పడమే తప్ప, ఆ తరువాత ఉద్యాపన చేసుకున్న వారి గురించి యెక్కడా చెప్పబడటం లేదు. 21 సంవత్సరాలపాటు నోచాల్సిన నోమిది. అందువల్ల ఉద్యాపన కష్టమే. నోచుకున్నవారు, ఉద్యాపన సంకల్పం చెప్పుకుంటే చాలు. శక్తిగలవారు పండితుల సలహాపై వైభవముగా చేసుకోవచ్చును. ఈ వ్రతం దంపతులు చేయాలి. భర్తకు వీలు కుదరకపోతే భార్య ఒక్కతే నోచుకోవచ్చును గాని, భార్యకు వీలవకపోతే భర్త ఒక్కడూ నోచకూడదు. పెండ్లికాని స్త్రీ పురుషులు ఈ నోమునోచడం అత్యుత్తమ ఫలప్రదం.
*విశేషం* : ప్రస్తుతం ఈ నోము కార్తీకమాసంలో మాత్రమే నోచబడుతోంది.
*వ్రత ఫలితం* : ఆలుమగల అన్యోన్యత కొరకు.

**దీపదానాల నోము :** *విధానం* : ప్రతిరోజూ వ్రత మహత్య కథచెప్పుకొని అక్షతలు వేసుకోవాలి. కార్తీకమాసం నెల్లాళ్ళూ శివాలయంలోగాని, విష్ణ్వాలయంలోగాని, మొదటిరోజు 1 దీపం, 2వరోజు 2 దీపాలు, 3వరోజు 3దీపాలు చొప్పున - నెలంతావెలిగించాలి. అలాగే - ప్రతిరోజూ 1 దీపం 1 బ్రాహ్మణుడికి దక్షిణతాంబూలాలతో దానమివ్వాలి.
*ఉద్యాపన* : నెలనడుమ, కార్తీకపౌర్ణమినాడుగాని, లేదా, నెలచివర అమావాస్యనాడుగాని - వెండీ, బంగారు, రాగిలోహాలలో యేదోఒక లోహంతోగాని - కనీసం మట్టితోనైనాగాని 33 ప్రమిదలుచేయించి, ఒక్కొక్క ప్రమిదలో ఒక్కొక్క కమలవత్తిచొప్పున 33 వత్తులనూ నేతితో వెలిగించి - బిడ్డలుకలిగిన ముత్తయిదువకు దక్షిణతాంబూలములతో వాయనదానమీయవలెను.
*వ్రత ఫలితం* : ఇంటిల్లిపాదికీ ఆరోగ్యం, ఐశ్వర్యం కలుగును.

**మూసివాయనాల నోము :**

"మూసి వాయనాల నోము - నోచిన ముదితకు
ముద్దు ముచ్చట తీరునూ - మోక్ష ప్రాప్తి కలుగును"

*విధానం* : ఈ పాట పాడుకుని అక్షింతలు వేసుకుని ఉద్యాపన చేసుకోవాలి.
*ఉద్యాపన* : పసుపు, కుంకం, నల్లపూసలు, గాజులు, పువ్వులు, పండ్లు, ఆకులు - ఆరు చేటల నిండుగా పోసి, పైన ఒక్కొక్క చేటను బోర్లించి, ఒక్కొక్క మూసివాయనాన్నీ దక్షిణ తాంబూలాలతో ఆరుగురు ముత్తయిదువులకు యివ్వాలి. ఒకేసారి యిచ్చే శక్తిలేనివారు - వారానికొక వాయనం చొప్పున ఆరువారాలు యిచ్చుకోవచ్చును.
చేటలు పెద్దవయినా, చిన్నదయినా యెవరి తాహతుకు తగ్గవి వారు వుపయోగించాలే గాని చేట యొక్క చిన్నా పెద్దా ఆకారాలకు నియమం లేదు. పెద్ద చేటలతో యిచ్చిన వాయనాలను "పెద్దమూసివాయనా"లనీ, చిన్న చేటలతో యిచ్చిన వాయనాలను "చిన్నమూసివాయనా"లనీ అనడం - వాడుక.
*వ్రత ఫలితం* : మోక్ష ప్రాప్తి కలుగును.

**వరలక్ష్మీ వ్రతం :** *విధానం* : శ్రావణ మాసంలో పౌర్ణమికి ముందరి శుక్రవారంనాడు పేరంటాండ్రతో కలిసి, స్నానమాచరించి వివిధ వర్ణాల వస్త్రాలను ధరించి, క్రొత్తబియ్యం, మర్రి యిగుళ్ళుతో నిండిన పూర్ణకుంభాన వరలక్ష్మిని ఆవాహన చేయాలి. భక్తి పూర్వకమైన కల్పమంత్రాలతో షోడశోపచారాల ఈ తల్లిని పూజించి, కుడిచేతికి తోరణంను కట్టుకుని, నేవేద్యమునుఇచ్చి - ఒకానొక సద్బ్రాహ్మణునికి పన్నెండు భక్ష్యాలను దక్షిణతాంబూలాలతో వాయనమిచ్చి అనంతరం వరలక్ష్మి ప్రసాదాన్నీ భుజించాలి.
*ఉద్యాపన* : లేదు.
*వ్రత ఫలితం* : స్త్రీలయొక్క సర్వవాంఛలను తీర్చి, సర్వవిధ సౌభాగ్యాలను, సఖలఐశ్వర్యాలను యిచ్చి, సర్వదా సంరక్షించే వనితల పాలిట వరప్రదాయిని వరలక్ష్మీవ్రతం మాత్రమే. వ్రతాలన్నింటిలోనూ కూడా స్త్రీలు ఆచరించదగిన అత్యుత్తమ వ్రతం యిది.

**సంపద శుక్రవారం నోము:** *విధానం* : శుక్రవారం ప్రాత: కాలమే లేచి, పాచీ వగయిరాలు చేసి వాకిలి చక్కగా అలికి, తెలని ముగ్గులుపెట్టి, ఇంట్లో నాలుగుమూలలా అలికి ముగ్గులుపెట్టి, తలదువ్వుకుని, కాటుక పెట్టుకుని, పసుపురాసుకుని, కంఠస్నానం చేసి, బొట్టుపెట్టుకుని, మహాలక్ష్మిని పూజించి, ఒక

(మిగతా తరువాతి పేజీ)

*With Best Compliments*

**G Venu Gopal**
Vice President - II

**Ln. G Madhu Mohan**
General Secretary



భగవంతుడూ, భయమూ - ఒక చోట నివసించవు

25 December 2008 13:22:32
clc150r8c

# VYSPRO-INDIA

VYSPRO INDIA
VYSYA PROFESSIONALS ASSOCIATION
Regd. No. 5837 of 1998

## VYSYA PROFESSIONALS ASSOCIATION

Flat No. 101, H. No. 1-8-702/4, Vijetha Madhuram, Near Shankar Mutt, Nallakunta, Hyderabad-44, Tel: 040-2760 5490/91,
web: www.vysproindia.org, e-mail: vysproindia@rediff.com

**Dayakar Gelli** President | **Ln. G Madhu Mohan** General Secretary | **B. Srinivas** Treasurer | **R. Srinivasa Rao** Chairman - Calendar Committee

Vice Presidents: N Chandra Sekharaiah, G Venugopal ■ Joint Secretaries: S Narayana Murthy, R Srinivasa Rao


కల్యాది 5110 శాలివాహనశకం 1931 స్వస్తిశ్రీ విరోధినామ సంవత్సర శ్రావణ శుక్ల ఏకాదశి శనివారం మొదలు భాద్రపద శుక్ల ఏకాదశి సోమవారం వరకు
హిజిరా 1430 షాబాన్ చ 10 మొదలు రంజాన్ చ 11 వరకు

# 2009
## ఆగష్టు AUGUST

తిథినక్షత్రముల సమాప్తి కాలములు వర్జ్యము యొక్క ఆరంభ సమాప్తి కాలములు ఇండియన్ స్టాండర్డ్ గంటలలో చూపబడినవి. ఉ-ఉదయం, ప-పగలు, మ-మధ్యాహ్నం, సా-సాయంత్రం, రా-రాత్రి, తె-తెల్లవారుఝాము

| తేది | సూ.ఉ. | సూ.అ. | తేది | సూ.ఉ. | సూ.అ. |
|---|---|---|---|---|---|
| 1 | 5-42 | 6-29 | 15 | 5-46 | 6-23 |
| 7 | 5-44 | 6-27 | 22 | 5-47 | 6-19 |

| | | | | | |
|---|---|---|---|---|---|
| **SUN ఆది**<br>రాహు సా 4.30-6.0<br>యమ మ 12.0-1.30<br>దు సా 4.46-5.37 | **30** ౮<br>దశమి ప10-47 మూల ప12-38<br>వ ప 10-53 మొ 12-37 కు<br>వ రా 11-13 మొ 12-58 కు | **2** ౧౧<br>ద్వాదశి రా 10-58<br>మూల తె 5-26<br>వ తె 4-41 మొ 5-25 కు | **9** ౧౮<br>తదియ ప 9-15<br>పూర్వాభాద్ర రా 7-01<br>వ తె 4-02 మొ 5-42 కు | **16** ౨౫<br>ఏకాదశి రా 1-28<br>మృగశిర సా 5-15<br>వ రా 1-07 మొ 2-37 కు | శక భాద్ర **23** ౧<br>తదియ ప 9-58<br>ఉత్తరఫల్గుణి ఉ 7-07<br>వ మ 3-19 మొ 4-53 కు |
| **MON సోమ**<br>రాహు ఉ 7.30-9.0<br>యమ ప 10.30-12.0<br>దు ప 12.31-1.22<br>దు రా 2.32-3.16 | **31** ౯<br>ఏకాదశి ప 12-43<br>పూర్వాషాఢ మ 3-07<br>వ రా 11-59 మొ 1-45 కు | **3** ౧౨<br>త్రయోదశి రా 12-48<br>పూర్వాషాఢ పూర్తి<br>వ సా 4-02 మొ 5-48 కు | **10** ౧౯<br>చవితి ప 9-51<br>ఉత్తరాభాద్ర రా 8-05<br>వర్జ్యము లేదు | **17** ౨౬<br>ద్వాదశి రా 11-06<br>ఆర్ద్ర మ 3-43<br>వ రా 2-53 మొ 4-23 కు | **24** ౨<br>చవితి ఉ 8-40<br>హస్త ఉ 6-32<br>వ మ 2-29 మొ 4-05 కు |
| **TUE మంగళ**<br>రాహు మ 3.00-4.30<br>యమ ప 9.00-10.30<br>దు ప 8.16-9.07<br>దు రా 10.52-11.36 | **పండుగలు వ్రత విశేషాలు**<br>2 దామోదర ద్వాదశి<br>దధివ్రతారంభం<br>3 ఆశ్లేషాకార్తె మ 3-01<br>5 హయగ్రీవోత్పత్తి<br>శ్రావణపూర్ణిమ రక్షాబంధం<br>ఆపస్తంభోపాకర్మ విఖనస జయంతి<br>6 షాభిబరత్<br>8 చాతుర్మాస్యద్వితీయ<br>9 సంకష్టచతుర్థివ్రతం ప్రారంభం<br>14 కృష్ణాష్టమి, శ్రీకృష్ణ జయంతి<br>15 భారత స్వాతంత్ర దినోత్సవము<br>17 సింహసంక్రాంతి మ 1-41<br>మఘాకార్తె మ 1-41<br>19 మాసశివరాత్రి<br>20 పోలాల అమావాస్య, కుశగ్రహణం<br>21 రంజాన్ నెల ప్రారంభం<br>23 వినాయకచవితి<br>25 ఋషిపంచమి<br>26 సూర్యషష్ఠి, స్కందషష్ఠి<br>27 ఆముక్తాభరణ సప్తమి<br>28 దూర్వాష్టమి<br>29 నందానవమి, కేదారనవమి<br>30 గజలక్ష్మీవ్రతం<br>31 పరివర్తనైకాదశి, వామనజయంతి<br>పుబ్బకార్తె ప10-10 | **4** ౧౩<br>చతుర్దశి రా 2-48<br>పూర్వాషాఢ ఉ 7-56<br>వ సా 4-38 మొ 6-24 కు | **11** ౨౦<br>పంచమి ప 9-58<br>రేవతి రా 8-41<br>వ ఉ 8-23 మొ 10-01 కు | **18** ౨౭<br>త్రయోదశి రా 8-38<br>పునర్వసు మ 2-02<br>వ రా 9-29 మొ 10-59 కు | **25** ౩<br>పంచమి ఉ 7-49<br>చిత్ర ఉ 6-23<br>వ ప 12-02 మొ 1-39 కు |
| **WED బుధ**<br>రాహు ప 12.00-1.30<br>యమ ఉ 7.30-9.00<br>దు ప 11.40-12.31 | | **5** ౧౪<br>○ పూర్ణిమ తె 4-58<br>ఉత్తరాషాఢ ప 10-34<br>వ మ 2-59 మొ 4-45 కు | **12** ౨౧<br>షష్ఠి ప 9-33<br>అశ్వని రా 8-47<br>వ సా 4-46 మొ 6-22 కు | **19** ౨౮<br>చతుర్దశి సా 6-12<br>పుష్యమి ప 12-23<br>వ రా 11-55 మొ 1-26 కు | **26** ౪<br>షష్ఠి ఉ 7-26<br>స్వాతి ఉ 6-40<br>వ ప 12-28 మొ 2-07 కు |
| **THU గురు**<br>రాహు మ 1.30-3.0<br>యమ ఉ 6.00-7.30<br>దు ప 9.58-10.41<br>దు రా 2.32-3.16 | | **6** ౧౫<br>కృష్ణ పాడ్యమి పూర్తి<br>శ్రవణం మ 1-06<br>వ సా 5-29 మొ 7-14 కు | **13** ౨౨<br>సప్తమి ఉ 8-40<br>భరణి రా 8-25<br>వ ఉ 6-15 మొ 7-52 కు | **20** ౨౯<br>● అమావాస్య మ 3-50<br>ఆశ్లేష ప 10-55<br>వ రా 10-07 మొ 11-37 కు | **27** ౫<br>సప్తమి ఉ 7-33<br>విశాఖ ఉ 7-34<br>వ ప 11-45 మొ 1-25 కు |
| **FRI శుక్ర**<br>రాహు ప 10.30-12.0<br>యమ మ 3.00-4.30<br>దు ప 8.16-9.07<br>దు రా 12.20-1.04 | | **7** ౧౬<br>పాడ్యమి ఉ 6-38<br>ధనిష్ఠ మ 3-27<br>వ రా 11-14 మొ 12-58 కు | **14** ౨౩<br>అష్టమి ఉ7-22 ఉపరి నవమి<br>తె4-02 కృత్తిక రా7-40<br>వ ఉ 8-03 మొ 9-42 కు | **21** ౩౦<br>భాద్రపద శుక్ల పాడ్యమి మ1-36<br>మఘ ప 9-19<br>వ సా 4-55 మొ 6-27 కు | **28** ౬<br>అష్టమి ఉ 8-10<br>అనూరాధ ఉ 8-43<br>వ మ 2-43 మొ 4-26 |
| **SAT శని**<br>రాహు ప 9.00-10.30<br>యమ మ 1.30-3.00<br>దు ఉ 5.43-7.25 | శక శ్రావణ **1** ౧౦<br>శ్రావణ శుక్ల ఏకాదశి రా9-26<br>జ్యేష్ఠ రా 3-12<br>వ ఉ 7-22 మొ 9-05 కు | **8** ౧౭<br>విదియ ఉ 8-10<br>శతభిషం సా 5-27<br>వ రా 12-16 మొ 1-58 కు | **15** ౨౪<br>దశమి రా3-42 రోహిణి సా6-36<br>వ ప 10-58 మొ 12-30 కు<br>వ రా 11-54 మొ 1-25 కు | **22** ౩౧<br>విదియ ప 11-38<br>పూర్వఫల్గుణి ఉ 8-05<br>వ మ 3-0 మొ 4-33 కు | **29** ౭<br>నవమి ప 9-17<br>జ్యేష్ఠ ప 10-29<br>వర్జ్యము లేదు |

98490 30308


V Madan Mohan
Proprietor

with best compliments from...

# VM Marketing
Interior Contractors

11-3-292/27/1, Srinivasa Nagar, Secunderabad-61
Ph: 040-2750 3810 Cell: 9848 945000

## బాలానందం - 2

### పొడుపు కథలు

1. అంతులేని చెట్టుకు అరవై కొమ్మలు, కొమ్మ కొమ్మకు కోటిపువ్వులు, అన్ని పువ్వుల్లో రెండేకాయలు
2. అడవిలో పుట్టింది. అడవిలో పెరిగింది, మా ఇంటి కొచ్చింది. తైతక్క లాడింది.
3. అడవిలో పుట్టింది. అడవిలో పెరిగింది. మా ఇంటికొచ్చింది. మహాలక్ష్మి లాగుంది.
4. అమ్మ కడుపున పడ్డాను, అంతా సుఖాన ఉన్నాను. నీచే దెబ్బలు తిన్నాను, నిలువున ఎండిపోయాను. నిప్పుల గుండు తొక్కాను, గుప్పెడు బూడిద అయినాను.
5. అగ్గి అగ్గీ ఛాయ, అమ్మ కుంకుమ ఛాయ, బొగ్గు బొగ్గు ఛాయ, పోలిఛాయ కందిపప్పు ఛాయ కాలనేమి ఛాయ, కడసారి తాతయ్య కణితి ఛాయ
6. పైనో పలకా, కిందో పలకా, పలకల మధ్య మెలికల పాముా, పామును పట్టా పగ్గలంలేదు పెగ్గెలు పలికే సిగ్గోదినా
7. ఎనిమిది చేతుల ఏబ్రాసీ, ఎప్పుడు తిరిగే సోబ్రాసి వెన్నున జంజె వ్రేళ్ళాడూ తీసిన కొద్దీ తెర్లాడు
8. చిటపట చినుకులు కురియంగా, సీతాదేవి పుట్టంగా, లంకాదీపం పెట్టంగా, రావణుని తల కొట్టంగా చిలప చిలప నీళ్ళలో సీతమ్మ జడలంట, భూమంటె నెల్లూరు కోటంట, కోటలో రాజు పెళ్ళాం కొలువంట
9.చూపులేని కన్ను సుందరమౌ కన్ను, తోటలేని కన్ను తోక కన్ను కన్ను గాని కన్ను కాలకంతుని కన్ను
10. చూస్తే ఒకటి, చేస్తే రెండూ, తలకూ తోకకూ ఒకటే టోపి చెప్పండీ, యిది చెప్పండీ
11. చెక్కని స్తంభం - చేతి కందదూ, చెయ్యని కుండా పొయ్యని నీళ్ళూ, చెయ్యని సున్నం - తియ్యని బెల్లం
12. చెట్టు చూడు, చెట్టందం చూడు, చిత్రమైన చిగురాకును చూడు, పూసిందంటే ఒకటే పూవు చూడు కాసిందంటే గంపెడు కాయలు చూడు
13. జీడీ వారికి కోడలూ, సిరిగల వారికి ఆడబడుచు, వైసుల గుల్కే వయ్యారీ వైశాఖంలో వస్తుందీ
14. భూమాతకు ముద్దుబిడ్డ, ఆకాశపు జున్నుగడ్డ, రాత్రివేళ రాజరికం - పగలయితే పేదరికం
15. మూడు కాళ్ళ ముసలి దంట, వీపు మీద నోరంట, కవలమెత్తి చేతికిస్తే కమ్మగా దిగమింగునంట, దాని అర్థం తెలీదు, దాని భోగం తెలీదు, అన్నపేరు సిద్ధు గురువుడు అడిగి తెల్సుకో
16. దాని మొదలు చెరకు మొదలు, దాని ఆకు తామ రాకు దాని పూత మేడిపూత దాని కాత గజ్జికాత
17. పచ్చని పెట్టెతో విచ్చుకొనుంది, తెచ్చుకోపోతేనూ గుచ్చుకుంటుంది.
18. పిఠాపురం చిన్నవాడా, పిట్టల వేటగాడా, బ్రతికిన పిట్టను కొట్టవద్దు. చచ్చిన పిట్టను తేనూవద్దు, కూరను లేకుండా రానూవద్దు ఏమికూర?
19. సుట్ల సుట్ల బావికాడా, సుందరమ్మ తోటకాడా ఆకుపుట్టె, పోకపుట్టె, కొడుకును కొట్టేసి కోడలు ముండమోసి
20. అడవిలో పుట్టాను. మేదరింట్లో మెలిగాను వంటినిండా గాయాలు కడుపునిండ రాగాలు
21. ఈ ప్రపంచంలోని వారందరూ నా బిడ్డలే కాని అమ్మా! అని నన్నెవరు పిలవరు ఏం చేయాలన్నా ఏమి పొందాలన్నా నాలోనే ఎటూ పోవాలన్నా ఎక్కడికి వెళ్ళాలన్నా నామీదే
22. దేహమెల్ల కన్నులు దేవేంద్రుడ్నిగాను నరుడు తోడులేక నడువలేను నేను ప్రాణిని కాను పట్టిప్రాణుల చంపుత మరి నేనెవరిని తెలుసుకోండి.
23. తండ్రి గరగర తల్లి పీచుపీచు, బిడ్డలు రత్నమాణిక్యాలు మనుమలు మంచి ముత్యాలు
24. పుట్టెడు శనగలలో ఒకటేరాయి
25. తెల్లటి పొలములో నల్లని విత్తనాలు చేతితో చల్లడం నోటితో ఏరుకోవడం
26. కిట కిట తలుపులు కిటారు తలుపులు తీసినా, వేసినా చప్పుడు కావు.
27. చకచకపోయేవి రెండు - గట్టెక్కి చూసేవి రెండు అంది పుచ్చుకునేవి రెండు - ఆలకించేవి రెండు
28. రాజుగారితోటలో రోజాపూలు చూచేవారేగాని లెక్కవేసేవారే లేరు.
29. ముక్కుమీది కెక్కు మందరి చెవులు నొక్కు టక్కు నిక్కుల సొక్కు జారిందంటే పుటుక్కు
30. తల ఉన్నా కళ్ళు లేనిది?
31. కన్ను ఉన్నా తల లేనిది.
32. కాళ్ళున్నా పాదాలు లేనిది?
33. అడుగులు ఉన్నా కాళ్ళు లేనిది?
34. పత్రాలు ఉన్నా కొమ్మలు లేనిది?
35. శాఖలు ఉన్నా ఆకులు లేనిది?
36. ముఖం ఉన్నా మెడ లేనిది?
37. పళ్ళు ఉన్నా నోరు లేనిది?

**జవాబులు**

(1) ఆకాశం, చుక్కలు, సూర్యుడు (2) చల్లకవ్వం (3) గడప (4) పిడక (5) గురిగింజ (6) నాలుక (7) రాట్నం (8) అరటి (9) నెమలి (10) కలం (11) కొబ్బరి (12) ఆకాశం, వెన్నెల, చంద్రుడు, చుక్కలు (13) మామిడిపండు (14) చంద్రుడు (15) గానుగ (16) ఆముదముచెట్టు (17) మొగలిపువ్వు (18) కోడిగ్రుడ్డు (19) అరటిచెట్టు (20) మురళి (21) భూమి (22) వల (23) పనస (24) చందమామ (25) పుస్తకం (26) కంటిరెప్పలు (27) కాళ్ళు, కళ్ళు, చేతులు, చెవులు (28) చుక్కలు (29) కళ్లజోడు (30) గుండుసూది (31) సూది (32) కుర్చీ (33) గజం బద్ద (34) పుస్తకం (35) సంస్థ (36) నది (37) రంపం

**సంకలనం : Ch. R.S.శ్రీనివాస్ కుమార్**
B.Com, F.C.A (DISA).,
Hyderabad

## ప్లేట్‌ను విసిరి పారేయండి.

చదువు గురించి ఈ మధ్య చాలా మంది ఓ మాట చెబుతుంటారు.

కష్టపడి చదవొద్దు - ఇష్టపడి చదవండి అంటారు నిజానికి ఇష్టపడి చదవడం, కష్టపడి చదవడం - ఈ రెండూ వేర్వేరు కావు. కష్టపడి తీరాల్సిందే. కష్టపడకుండా ఇష్టపడలేము. ఇష్టపడితే కష్టం తెలియదు. మన పూర్వీకులు ఇదే విషయాన్ని ఇలా చెప్పారు.

"సుఖార్థీ చేత్ త్యజేత్ విద్యా విద్యార్థీ చేత్ త్యజేత్ సుఖమ్ సుఖార్థినః కుతో విద్యా కుతో విద్యార్థిన స్సుఖమ్"

సుఖం కోరుకునే వాడు చదువు వదులుకోవాలి. విద్యను కోరుకునేవాడు సుఖాన్ని వదులుకోవాలి. సుఖార్థికి చదువెలా వస్తుంది? విద్యార్థికి సుఖం ఎలా ఉంటుంది? అని దీనర్థం. అంటే విద్యార్థిని అష్టకష్టాలపాలు చేయడం కాదు. విద్యార్థి దృష్టి కేవలం చదువు మీదే ఉండాలన్నదే ఆశయం. దీనికి సంబంధించి ఓ కథ చెబుతారు.

పూర్వకాలం విద్యార్థులు గురుకులాల్లో ఉండి చదువుకునేవారు. గురువుగారి సాన్నిధ్యంలోనే ఉంటూ, పనులు చేస్తూ, సేవచేస్తూ, గురుపత్ని పెట్టే భోజనం తింటూ విద్యను, జ్ఞానాన్ని సంపాదించుకునేవారు.

ఓ విద్యార్థి ఇలాగే గురుకులంలో ఉండి చదువుకున్నాడు. అలా పన్నెండేళ్ళు గడిచిపోయాయి. ఈ పన్నెండేళ్లూ గురుపత్ని అతనికి ఆముదం నూనెతో వంటచేసి పెట్టేది. పన్నెండేళ్ల తరువాత ఓ రోజు విద్యార్థి గురుపత్నితో "కూరలు ఆముదం నూనెతో చేశారేమిటి"? అని అడిగాడు. అది విన్న గురువుగారు "నాయనా! ఇక నీ చదువు అయిపోయింది. ఇక నీకు చదువురాదు. ఇంటికి వెళ్ళు నేర్చుకున్నది ఉపయోగించు దాన్ని పదిమందికీ నేర్పు" అని చెప్పాడు. "అదేమిటి గురూజీ" అని అడిగాడా శిష్యుడు. నాయనా! గత పన్నెండేళ్ళుగా నీకు ఆముదం నూనెతోనే వండి పెడుతున్నాం. అయినా నీకు అది తెలియలేదు. ఎందుకంటే నీ దృష్టి కేవలం చదువుమీదే ఉంది. ఇపుడు నీకు వేరే విషయాలపై ధ్యాస వచ్చింది. అందుకే ఆముదం నూనె రుచి అర్థమైంది" అన్నాడు ఆ గురువుగారు

ఇష్టపడితే కష్టం తెలియదనడానికి ఇదో చక్కటి ఉదాహరణ. అందుకే విద్యార్థి క్షణం కూడా వృథా చేయకూడదు. ప్రతి క్షణాన్ని అధ్యయనం కోసం, విజ్ఞాన సముపార్జన కోసం వెచ్చించాలి.

"క్షణశః కణశశ్చైవ విద్యాం అర్థంచ సాధయేత్ క్షణే నష్టే కుతో విద్యా కణే నష్టే కుతోధనం"

అన్నది ఆర్యోక్తి!

అంటే : విద్యనూ, విత్తాన్ని (ధనాన్ని) సముపార్జించేవారు క్షణాన్ని, కణాన్ని - అంటే ధాన్యపు గింజను సైతం వృథా చేయకూడదు. పోయిన క్షణం తిరిగిరాదు. ఓ అరగంట వృథా చేసిన తరువాత రెండు గంటలు చదివామనుకోండి, అప్పుడు కూడా పోయిన అరగంట వృథా అయినట్టే, ఎందుకంటే - ఆ అరగంట కూడా సద్వినియోగం అయితే మనం రెండున్నర గంటలు చదివి ఉండేవాళ్ళం.

ధనం విషయంలోనూ అంతే. బస్తాడు ధాన్యం ఉన్నా, పోయిన అరకిలో బియ్యం పోయినట్టే. అది మళ్ళీ రాదు. కాబట్టి విద్యార్థి, ముఖ్యంగా పరీక్షలకు తయారవుతున్న విద్యార్థి, సమయం, సమయపాలన, సమయ సారిణి (టైం టేబుల్)లకు అత్యంత ప్రాముఖ్యం ఇవ్వాలి. అందుకని విద్యార్థిలో విద్యార్జన విషయంలో, పరీక్షల్లో విజయం సాధించే విషయంలో కృత నిశ్చయం, ధృఢ సంకల్పం ఉండాలి. నిజానికి ఇవి బయటనుంచి రావు. మనలోపలి నుంచే వస్తాయి. బయటనుంచి నీరు పోసి బావిని నింపలేము. బావిలో నుంచే జల ఊరాలి. భగవద్గీతలో భగవాన్ శ్రీకృష్ణుడు ఇదే విషయాన్ని మనకు ఎంతో చక్కగా చెప్పాడు.

"ఉద్ధరే దాత్మ నాత్మానం ఆత్మాన మవసాదయేత్ ఆత్మైవ హ్యాత్మనో బంధుః ఆత్మైవ రిపురాత్మనః

అంటే ఆత్మను ఆత్మే ఉద్ధరించుకుంటుంది. ఆత్మను ఆత్మే పడగొడుతుంది. మనకు మనమే శత్రువులం. మనకి మనమే మిత్రులం. మనం పైకి రావాలన్నది మనపైనే ఆధారపడి ఉంటుంది. మన పతనానికి మనమే కారకులం.

విద్యార్థి అనే వాడికి అయిదు లక్షణాలుండాలి అని పెద్దలు చెబుతుంటారు.

"కాక చేష్టా బకో ధ్యానం శ్వానసిద్రా తదైవచ స్వల్పాహారీ గృహత్యాగీ విద్యార్థీ పంచలక్షణమ్!"

విద్యార్థి చేష్టలు - అంటే పనులు : కాకిలాగా ఉండాలి. కాకి ఆహారం నుంచి దూరంగా వెళ్ళదు. అక్కడక్కడే తిరుగుతుంది. అది తినేవరకూ కావు కావు మంటుంది . విద్యార్థికి ఆ ధోరణి ఉండాలి. కొంగ ఏకాగ్రతతో జపం చేస్తుంది. ఎప్పుడైనా చెరువులోనో, పొలాల్లోనో ఉండే కొంగను చూడండి. ఒంటి కాలిపై నిశ్చలంగా ఉంటుంది. అడుగు తీసి అడుగు ఎంత జాగ్రత్తగా వేస్తుందంటే నీటిలో ఎలాంటి కదలికలూ కనిపించవు. దానివల్ల నీటిలోని పురుగులూ, కీటకాలూ, చేపలూ ఆదమరిచి ఉంటాయి. కొంగకు ఆహారమైపోతాయి. లక్ష్యసాధనలో అంత ఏకాగ్రత ఉండాలి. అందుకే 'బకధ్యానం' అన్నారు. విద్యార్థి కుక్కలా నిద్రపోవాలి. అతి తక్కువ సమయం నిద్రకి వెచ్చించాలి. అంటే అసలు పడుకోకూడదని కాదు. అవసరానికి మించి పడుకోకూడదు. కుక్క చిన్న అలికిడైనా లేస్తుంది. అంతటి జాగరూకత ఉండాలి.

ఆ తరువాత విద్యార్థి 'స్వల్పాహారి' అయి ఉండాలి. అంటే అసలు తినకూడదని, లంఖనాలు ఉండాలని కాదు. అలా చేస్తే నీరసిల్లి పోతాడు విద్యార్థి. ఆకలి, నీరసాల వల్ల చదువుపై ధ్యాస ఉండదు. అందువల్ల అసలుకే మోసం వస్తుంది. అయితే అతిగా తింటే నిద్ర వస్తుంది. గడ్డ పెరుగూ, నెయ్యి, తీయటి పదార్థాలు, పాయసాల్లాంటివి తింటే విద్యార్థికి నిద్రవస్తుంది. చదువు చట్టుబండలైతుంది. అందుకే నిద్రను, అలసత్వాన్ని పెంచే పదార్థాలను సేవించకూడదు. అదీ 'స్వల్పాహారి' అన్న పదం వెనక భావం.

చివరిది గృహత్యాగి. అంటే ఇంటికి దూరంగా ఉండాలి. ఇది గురుకులాలనాటి మాట. ఈనాడు ఇల్లు వదలక్కర లేదు. కానీ అనవసర విషయాల్లో తలదూర్చి సమయం వృథా చేయకూడదు. దృష్టి చదువుపైనే ఉండాలి.

దీన్నే ఆధునిక విద్యావేత్తలు ఇంకోలా చెప్పారు. విద్యార్థులు ప్లేట్‌కి దూరంగా ఉండాలని వారంటున్నారు. PLATE అంటే కంచం అని కాదు.

(P) - అంటే Postponement చదవవలసిన దాన్ని వాయిదా వేయకూడదు. 'తరువాత చదువుదాం', 'చదువొక బోర్', 'ఇంకా సమయం ఉందిలే' 'ఇంత తెల్లవారే చదవాలా', 'సాయంత్రం ఎందుకు చదవాలి', 'ఇంతవాన పడుతుంటే చదువేమిటి' వంటివి వదిలేయాలి.

(L) - అంటే Laziness సోమరితనం, 'ప్రస్తుతం రిలాక్స్ అవుతాం. తరువాత చదువు మొదలెడదాం', 'ఇప్పుడు చాలా అలసటగా ఉంది', 'తలనొప్పిగా ఉంది' వంటివి చదువును దెబ్బతీస్తాయి.

(A) - అంటే Absenteeism. గైర్హాజరు కావడం. ఓపని అనుకొని, దాన్ని పక్కనబెట్టి వేరే పనిలో మునిగిపోవడం వంటివి విద్యార్థి వదిలేయాలి.

(T) - అంటే Television. ఇది విద్యార్థి ఏకాగ్రతను దెబ్బతీస్తుంది. ఆలోచనల్ని పక్కదోవపట్టిస్తుంది. టీ.వి. కట్టేసినా, దాని తాలూకు ఆలోచనలు వెంటాడుతూనే ఉంటాయి.

(E) - అంటే Excessive Sleep. అతి నిద్ర. 'అతి నిద్రాలోలుడు - తెలివిలేని మూర్ఖుడు -పరమార్థం కానక వ్యర్థంగా చెడుతాడు' అని ఘంటసాల ఏనాడో పాడి మరీ చెప్పాడు. అతినిద్ర ఏకాగ్రతను దెబ్బతీయడమే కాక, జ్ఞాపకశక్తిని కృశింప చేస్తుంది. దీనివల్ల భయం, ఆందోళన, తద్వారా అభద్రత తద్వారా అనవసర ఆలోచనలు కలుగుతాయి.

అందుకే PLATE ని విసిరేయాలి!

**వనమా శ్రావణి**
B.Com, ACS

*With Best Compliments*

**KVR Anjaneyulu**
Advisor

**GVV Satyanarayana**
Advisor

నీవు తప్పు దారిలో ఉన్నట్లయితే కోపగించుకోవడం మంచిది కాదు. నీవు సరైన దారిలో ఉన్నట్లయితే కోపగించుకోవలసిన అవసరంలేదు.

# VYSPRO-INDIA


Regd. No. 5837 of 1998

VYSYA PROFESSIONALS ASSOCIATION

Flat No. 101, H. No. 1-8-702/4, Vijetha Madhuram, Near Shankar Mutt, Nallakunta, Hyderabad-44, Tel: 040-2760 5490/91,
web: www.vysproindia.org, e-mail: vysproindia@rediff.com

**Dayakar Gelli** President | **Ln. G Madhu Mohan** General Secretary | **B. Srinivas** Treasurer | **R. Srinivasa Rao** Chairman - Calendar Committee

Vice Presidents: N Chandra Sekharaiah, G Venugopal ■ Joint Secretaries: S Narayana Murthy, R Srinivasa Rao


కల్యాది 5110 శాలివాహనశకం 1931 స్వస్తిశ్రీ
విరోధినామ సంవత్సర భాద్రపద శుక్ల ద్వాదశి మంగళవారం
మొదలు ఆశ్వియుజ శుక్ల ద్వాదశి బుధవారం వరకు
హిజిరా 1430 రంజాన్ చ 12 మొదలు షవ్వాల్ చ 11 వరకు

# 2009
## సెప్టెంబర్ SEPTEMBER

తిథినక్షత్రముల సమాప్తి కాలములు వర్జ్యము యొక్క ఆరంభ సమాప్తి కాలములు ఇండియన్ స్టాండర్డ్ గంటలలో చూపబడినవి. ఉ-ఉదయం, ప-పగలు, మ-మధ్యాహ్నం, సా-సాయంత్రం, రా-రాత్రి, తె-తెల్లవారుఝాము

| తేది | సూ.ఉ. | సూ.అ. | తేది | సూ.ఉ. | సూ.అ. |
|---|---|---|---|---|---|
| 1 | 5-49 | 6-17 | 15 | 5-50 | 6-00 |
| 7 | 5-49 | 6-11 | 22 | 5-50 | 5-55 |

| Day | | | | | |
|---|---|---|---|---|---|
| **SUN ఆది**<br>రాహు సా 4.30-6.0<br>యమ మ 12.0-1.30<br>దు సా 4.39-5.29 | | **6**<br>విదియ రా 9-57<br>ఉత్తరాభాద్ర రా 3-37<br>వ ప 12-31 మొ 2-11 కు | **13**<br>నవమి మ 1-52<br>ఆర్ద్ర రా 11-47<br>వ ప 9-10 మొ 10-40 కు | **20**<br>విదియ రా 9-12<br>హస్త మ 2-18<br>వ రా 10-13 మొ 11-48 కు | **27**<br>నవమి రా 1-14<br>పూర్వాషాఢ రా 10-11<br>వ ఉ 6-20 మొ 8-05 కు |
| **MON సోమ**<br>రాహు ఉ 7.30-9.0<br>యమ ప 10.30-12.0<br>దు ప 12.29-1.19<br>దు రా 2.36-3.22 | | **7**<br>తదియ రా 10-07<br>రేవతి తె 4-19<br>వ మ 3-58 మొ 5-36 కు | **14**<br>దశమి ప11-31 పునర్వసు రా10-09<br>వ ప 10-58 మొ 12-28 కు<br>వ తె 5-36 మొ | **21**<br>తదియ రా 8-21<br>చిత్ర మ 2-01<br>వ రా 7-39 మొ 9-15 కు | **28**<br>దశమి రా 3-24<br>ఉత్తరాషాఢ రా 12-46<br>వ ఉ7-02మొ8-48కు వ తె5-12మొ |
| **TUE మంగళ**<br>రాహు మ 3.00-4.30<br>యమ ప 9.00-10.30<br>దు ప 8.19-9.09<br>దు రా 10.46-11.32 | శక భాద్రపద **1**<br>భాద్రపద శుక్ల ద్వాదశి మ2-44<br>ఉత్తరాషాఢ సా 5-43<br>వ రా 10-07 మొ 11-52 కు | **8**<br>చవితి రా 9-45<br>అశ్విని తె 4-32<br>వ రా 12-29 మొ 2-05 కు | **15**<br>ఏకాదశి ప 9-04<br>పుష్యమి రా 8-29<br>శేవ ఉ 7-07 కు | **22**<br>చవితి రా 7-58<br>స్వాతి మ 2-12<br>వ రా 7-57 మొ 9-35 కు | **29**<br>ఏకాదశి తె 5-27<br>శ్రవణం రా 3-22<br>శేవ ఉ 6-58 కు |
| **WED బుధ**<br>రాహు ప 12.00-1.30<br>యమ ఉ 7.30-9.00<br>దు ప 11.39-12.29 | **2**<br>త్రయోదశి సా 4-45<br>శ్రవణం రా 8-12<br>వ రా 12-37 మొ 2-23 | **9**<br>పంచమి రా 8-55<br>భరణి తె 4-17<br>వ మ 2-02 మొ 3-37 కు | **16**<br>ద్వాదశి ఉ6-33 ఉపరి త్రయోదశి రా3-35 ఆశ్లేష సా6-51<br>వ ఉ 8-25 మొ 9-55 కు | శక ఆశ్వి **23**<br>పంచమి రా 8-06<br>విశాఖ మ 2-52<br>వ రా 7-03 మొ 8-43 కు | **30**<br>ద్వాదశి పూర్తి<br>ధనిష్ఠ తె 5-47<br>వ ఉ 7-46 మొ 9-31 కు |
| **THU గురు**<br>రాహు మ 1.30-3.0<br>యమ ఉ 6.00-7.30<br>దు ప 9.59-10.49<br>దు రా 2.36-3.22 | **3**<br>చతుర్దశి సా 6-37<br>ధనిష్ఠ రా 10-42<br>వర్జ్యము లేదు | **10**<br>షష్ఠి రా 7-39<br>కృత్తిక రా 3-37<br>వ మ 3-57 మొ 5-31 కు | **17**<br>చతుర్దశి రా2-06 మఘ సా5-20<br>వ ఉ 6-06 మొ 7-36 కు<br>వ రా 12-54 మొ 2-25 కు | **24**<br>షష్ఠి రా 8-45<br>అనూరాధ సా 4-02<br>వ రా 10-01 మొ 11-43 కు | |
| **FRI శుక్ర**<br>రాహు ప 10.30-12.0<br>యమ మ 3.00-4.30<br>దు ప 8.19-9.09<br>దు రా 12.18-1.04 | **4**<br>○ పూర్ణిమ రా 8-10<br>శతభిషం రా 12-46<br>వ ఉ 6-31 మొ 8-15 కు | **11**<br>సప్తమి సా 6-0<br>రోహిణి రా 2-34<br>వ సా 6-55 మొ 8-27 కు | **18**<br>● అమావాస్య రా 12-07<br>పూర్వఫల్గుణి సా 4-02<br>వ రా 10-57 మొ 12-30 కు | **25**<br>సప్తమి రా 9-54<br>జ్యేష్ఠ సా 5-42<br>వర్జ్యము లేదు | |
| **SAT శని**<br>రాహు ప 9.00-10.30<br>యమ మ 1.30-3.00<br>దు ఉ 5.49-7.29 | **5**<br>కృష్ణ పాడ్యమి రా 9-19<br>పూర్వాభాద్ర రా 2-27<br>వ ఉ 7-37 మొ 9-19 కు | **12**<br>అష్టమి సా 4-01<br>మృగశిర రా 1-17<br>వ ఉ 7-53 మొ 9-24 కు | **19**<br>ఆశ్వియుజ శుక్ల పాడ్యమి రా10-29<br>ఉత్తరఫల్గుణి మ 3-03<br>వ రా 11-12 మొ 12-45 కు | **26**<br>అష్టమి రా 11-27<br>మూల రా 7-47<br>వ సా 6-02 మొ 7-46 కు | |

**పండుగలు వ్రత విశేషాలు**

1 కల్కిద్వాదశి క్షీరవ్రతారంభం
3 అనంతపద్మనాభవ్రతం
4 ఉమామహేశ్వరవ్రతం సావిత్రీవ్రతం, సీమోల్లంఘన యతీనాం దీక్షా విసర్జన
5 మహాలయ పక్షారంభం ఉపాధ్యాయదినోత్సవము
7 కజ్జలీవ్రతం, ఉండ్రాళ్ళతద్దె
9 భరణిమహాలయము
10 చంద్రషష్ఠి
12 మధ్యాష్టమి, రుద్రాష్టమి
13 అహిర్నవమి, దుర్గోత్థాపన ఉత్తరఫల్గుణీకార్తె తె4-01
16 యతి మహాలయః కలియుగాది, షాబిక్విద్ర
17 మాసశివరాత్రి కన్యాసంక్రాంతి మ 2-03
18 మహాలయ అమావాస్య
19 దౌహిత్రకృత మహాలయః శరన్నవరాత్ర వ్రతారంభం
21 రంజాన్ స్తన్యవృద్ధిగౌరీవ్రతం
22 ఉపాంగలలితావ్రతం
26 దుర్గాష్టమి, కాళీఅష్టమి సరస్వతి పూజ
27 మహానవమి, చండీహోమం హస్తాకార్తె రా 7-07
28 విజయదశమి, శమీపూజ


Gudimetla Lakshminarayana
Managing Director

With Best Compliments from...



**RD Pollution Controls Pvt. Ltd.**

RDPC

Air, Dust & Fume Pollution Control, Bag Filters, Cyclones, Scrubbers, Unit Filters, Centrifugal Fans, Ventilation Systems, Pnuematic Conveying Systems.

D-59, Phase IV Extn., IDA, Jeedimetla, Hyderabad 500 055, Ph: +91-40-23095976, Fax: +91-40-23095975 www.rdpolutioncontrols.com, e-mail: rdpc@sifi.com

with best compliments from...

HP

**SRI VENKATESHWARA GAS AGENCY**

*HP GAS Dealer*

SY.NO.1, PLOT NO.1, VASAI COLONY, SAGAR ROAD
MIRYALGUDA, DISTRICT NALGONDA-508207
Phone No : 08689-231969, 242555
Email ID: venkateshwar.miryalaguda@hpgas.hpcl.co.in

VYSPRO-INDIA VYSPRO-INDIA VYSPRO-INDIA VYSPRO-INDIA VYSPRO-INDIA VYSPRO-INDIA VYSPRO-INDIA VYSPRO-INDIA

# బాలానందం - 1

హాయ్ చిన్నారులూ!

మన తెలుగు భాష గొప్పతనం మీకు తెలుసా? మనము చేసే ప్రతిపనీ చర్యకు, ప్రతిగా, అందముగా నెప్పి తెలియకుండా సామెతల రూపంలో చెప్పటము మన తెలుగు భాషకే దక్కింది. చాలా అద్భుతమైన తెలుగు వాఙ్మయములో, మన పూర్వీకులనుండి వల్లిస్తూ వచ్చిన వేల కొద్ది తెలుగు సామెతలలో మచ్చు తునకలుగా కొన్ని వందల సామెతలు మీకోసం ప్రత్యేకం. వీటిని చదువుతూ, వాడుకలో ఉపయోగిస్తూ మీ వాక్చాతుర్యాన్ని పెంచుకుంటారని ఆశిస్తూ.....

## తెలుగు వారి సామెతలు

అంగటిలో అన్నీ ఉన్నాయి అల్లుని నోట్లోశని.
అంత్య నిష్ఠూరం కన్నా ఆది నిష్ఠూరం మేలు.
అందని పండ్లకు అర్రులు చాచినట్లు.
అందరిదీ ఒకదారి ఉలిపి కట్టెదొక దారి!
అందితే సిగ అందకపోతే కాళ్ళు
అంధునకు అద్దం చూపినట్లు
అంబలి తాగేవాడికి మీసాలు ఎత్తే వాడొకడు.
అగ్గిమీద గుగ్గిలం అయినట్టు.
అగ్నికి వాయువు తోడైనట్లు.
అగ్నిలో మిడత పడినట్లు.
అగ్నిహోత్రంలో అజ్యం పోసినట్లు.
అడవిలో కాచిన వెన్నెల ముదిమిని చేసిన పెళ్ళి.
అడగందే అమ్మయినా అన్నం పెట్టదు.
అడిగే వాడికి చెప్పేవాడు లోకువ.
అడ్డాలనాటి బిడ్డగాని గడ్డాల నాటి బిడ్డగాదు!
అతిరహస్యం బట్టబయలు
అదిగో అంటే ఆరు నెలలు.
అదిగో తోక అంటే ఇదిగో పులి.
అద్దం అబద్ధం ఆడుతుందా!
అద్దం మీద ఆవగింజ.
అనుమానం పెనుభూతం.
అనుభవము ఒకరిది ఆర్భాట మరొకరిది.
అన్నపు చొరవే గాని అక్షరం చొరవలేదు.
అన్నీ వేసిచూడు నన్ను వేయకుండా చూడు అన్నదట ఉప్పు
అప్పు చేసి పప్పుకూడు.
అప్పులేని వాడే అధిక సంపన్నుడు.
అమ్మబోతే అడవి కొనబోతే కొరివి.
అయిన వారికి ఆకుల్లోను కానివారికి కంచాల్లోను.
అయిపోయిన పెళ్ళికి మేళాలెందుకు?
అయ్యవారిని చేయబోతే కోతి అయింది.
అరచేతిలో వైకుంతం చూపినట్లు.
అవ్వాకావలెను బువ్వా కావలెను.
అరటిపండు ఒలిచి చేతిలో పెట్టినట్లు.
ఆకలి ఆకలి అత్తగారూ అంటే, రోకలి మింగే కోడలా అన్నదట!
ఆకలి ఆకాశమంత నోరు సూది బెజ్జమంత
ఆకలి రుచి ఎరుగదు: నిద్రసుఖం ఎరుగదు.
ఆకాశానికి నిచ్చెన వేయుట.
ఆడే కాలు పారే నోరు ఊరకుండదు.
ఆలూ లేదు చూలూ లేదు కొడుకు పేరు సోమలింగం!
ఆడబోయిన తీర్థమెదురైనట్లు.
ఆడలేనమ్మ మద్దెల ఓడు అన్నదట!
ఆత్రగానికి బుద్ధి మట్టు.
ఆదిలోనే హంసపాదు.
ఆరిపోయే దీపానికి వెలుగు ఎక్కువ.
ఆయాసం ఒకరిది అనుభవం మరొకరిది.
ఆరునెలలు సహవాసం చేస్తే వారు వీరవుతారు.
ఆవగింజంత సందుంటే అరవయి గారెలు అప్పుడే తినేవాడిని గదా!
ఆశకు అంతులేదు.
అంగట్లో అరవు. తలమీద బరువు.
అంగిట బెల్లము. ఆత్మలో విషం.
అంచుడాబే గాని కొకడాబు లేదు.
అందని ద్రాక్ష పళ్ళు పుల్లన అన్నట్లు.
ఇంట గెలిచి రచ్చ గెలువు.
ఇంటి కన్న గుడి పదిలం.
ఇంటికళ ఇల్లాలే చెబుతుంది.
ఇంటి చక్కదనం ఇల్లాలే చెబుతుంది.
ఇంటి దొంగను ఈశ్వరుడైనా పట్టలేడు
ఇంటి పిల్లికి పొరుగు పిల్లి తోడు.
ఇంటి పేరు కస్తూరి ఇంటిలో గబ్బిలాల కంపు.
ఇంటిలో ఈగలమోత బయట పల్లకీమోత.
ఇంటిలో తిని ఇంటి వాసాలు లెక్క పెట్టినట్లు.
ఇంత బతుకు బతికి ఇంటెనుక చచ్చినట్లు.
ఇంట్లో పులి వీధిలో పిల్లి.
ఇల్లలకగానే పండగవుతుందా?
ఇచ్చేవాడ్ని చూస్తే చచ్చినవాడు లేచాడు.
ఇల్లు ఇరకటం ఆలు మర్కటం.
ఇల్లు కట్టి చూడు పెళ్ళి చేసి చూడు!
ఇసుక తక్కెడ పేడ తక్కెడ.
ఈతకాయతో తాటికాయ.
ఈన గాచి నక్కల పాలు చేసినట్లు.
ఈవూరి కావూరెంత దూరమో, ఆ వూరికి ఈవూరూ అంతే దూరం.
ఉడత ఊపులకు కాయలు రాలునా?
ఉన్నమాటంటే ఉలుకెక్కువ.
ఉపకారానికిపోతే అపకారం ఎదురైనట్టు.
ఊరు పొమ్మంటుంది కాడి రమ్మంటుంది.
ఊరికే వస్తే మావాడు మరొకడున్నాడు.
ఊరంతా చుట్టాలు ఉట్టికట్ట తావులేదు.
ఉలిదెబ్బ తిన్న శిలే శిల్పం అవుతుంది.
ఎంచబోతే మంచమంతా కంతలే.
ఎంచిన ఎరువేదీ అంటే యజమాని పాదమే.
ఎంతవారలయినా కాంతదాసులే .
ఎక్కడయినా బావగాని వంగతోటకాడ మాత్రంకాదు.
ఎండకాచిన చోటే వెన్నెల కాచేది.
ఎక్కిరించబోయి వెల్లకిలా పడ్డాడంట.
ఎలుకకు పిల్లి సాక్షం చెప్పినట్టు.
ఎనుబోతు మీద వాన కురిసినట్టు.
ఎవరిగోతిలో వారే పడతారు.
ఎద్దు పుండు కాకికి ముద్దా!
ఎరను చూపి చేపను లాగినట్టు.
ఎవరికి వారే యమునా తీరే.
ఎవరి వెఱ్ఱి వారికి ఆనందం.
ఏ ఎండకా గొడుగు. ఏ గాలికి ఆ చాప.
ఏకు అయివచ్చి మేకు అయిన తీరు.
ఏకులు పెడితే బుట్ట చినుగుతుందా!
ఏ గూటి చిలుక ఆ గూటి పలుకు పలుకుతుంది.
ఏ పుట్టలో ఏ పాముందో!
ఏమీ లేని విస్తరి ఎగిరెగిరి పడుతుంది. అన్నీ ఉన్న విస్తరి అణిగిమణిగీ ఉంటుంది.
ఏరుదాటిన తర్వాత తెప్ప తగలేసినట్టు.
ఏట్లో వేసినా ఎంచి పార వేయాలి.
ఏటి ఆవలి ముత్యాలు తాటికాయలంత అన్నట్లు.
ఏపాటు తప్పినా సాపాటు తప్పదు.
ఏనుగు మీద దోమ వాలినట్లు.
ఐశ్వర్యానికి అంతం లేదన్నట్లు.
ఋణశేషము, అగ్నిశేషము, వ్రణ శేషము ఉంచరాదు.
ఋణశేషం, వ్రణశేషం, శత్రు శేషం ఉంచరాదు.
ఒక ఒరలో రెండు కత్తులు ఇమడవు గదా!
ఒక చెయ్యి తట్టితే చప్పుడవుతాదా!
ఒకపూట తినేవాడు యోగి, రెండు పూటలు తినేవాడు భోగి, మూడు పూటలు తినేవాడు రోగి.
ఒక దెబ్బకు రెండు పిట్టలు.
ఒంటికి ఓర్చలేనమ్మ రెంటికి వోర్చునా!
ఒక కలగంటే తెల్లవారుతుందా?
ఒక దెబ్బకు రెండుముక్కలు.
ఓడలు బండ్లగును బండ్లు ఓడలగును.
కంచు మోగునట్లు కనకంబు మ్రోగునా!
కడుపు నిండిన వానికి గారెలు చేదు.
కత్తిపోటు తప్పినా కలంపోటు తప్పదు.
కననిది బిడ్డకాదు కట్టనిది చీర కాదు.
కల్గినవానికి అందరూ చుట్టాలే.
కామెర్ల రోగికి లోకమంత పచ్చనే.
కాలే కడుపుకు మండే గంజి.
కంచం అమ్మి మట్టెలు కొన్నట్టు.
కంచే చేను మేస్తే ఏలాగు!
కందకు లేని దురద కత్తిపీట కెందుకు?
కట్టె వంకరను పొయ్యి తీరుస్తుంది.
కడవంత గుమ్మడికాయ కత్తిపీటకు లోకువ.
కడుపు కూటికి ఏడిస్తే కొప్పుపూలకి ఏడ్చిందంట.
కత్తి మీద సాము.
కన్ను ఉండగా పాప తీయుట.
కయ్యానికయినా వియ్యానికయినా సమవుజ్జీ ఉండాలి.
కరవమంటే కప్పకు కోపం, విడవమంటే పాముకు కోపం.
కలిమిలేములు కావడి కుండలు.
కాకరచెట్టుకు పానకం పోసినట్టు.
కాకి బిడ్డ కాకికి ముద్దు గదా!
కాకి ముక్కుకు దొండపండు.
కాకిగూటిలో కోయిల పిల్లవలె.
కాగలకార్యం గంధర్వులే తీర్చారు.
కాచే చెట్టుకే రాళ్ళ దెబ్బలు.
కార్యం అయ్యేదాకా గాడిద కాళ్ళైనా పట్టాలి.
కాలికి వేస్తే మెడకు, మెడకు వేస్తే కాలికి.
కాలు జారినా తీసుకోగలం నోరు జారితే తీసుకోలేం.
కాశీకి పోయినా కర్మ తప్పదు.
కాశీకి వెళ్ళి గాడిద గుడ్డును తీసుకువచ్చినట్టు.
కాసుంటే మార్గం ఉంటుంది.
కీలెరిగి వాత పెట్టినట్టు.
కుక్క కాటుకు చెప్పుదెబ్బ.
కుక్క తోక పట్టుకొని గోదారీదినట్టు.
కూటికి పేదయితే గూణానికి పేదా?
కూర ఎంతైనా కూడు కాదు.
కూసే గాడిద వచ్చి మేసే గాడిదను చెడగొట్టినట్లు.
కొండంత తెలివి కంటె గోరంత కలిమి మేలు!
కొండ నాలుకకి మందువేస్తే ఉన్న నాలుక ఊడింది.
కొండను తవ్వి ఎలుకను పట్టినట్టు.
కొత్త అప్పుకు పోతే పాత అప్పు బయటపడ్డట్టు.
కొత్త బిచ్చగాడు పొద్దెరుగడు.
కొన్నది వంకాయ కొసిరింది గుమ్మడికాయ.
కొబ్బరి చెట్టు ఎందుకు ఎక్కావంటే, దూడ గడ్డి కోసం అన్నట్టు.
కొరివితో తల గోక్కున్నట్టు.
కొత్తొక వింత పాతొక రోత,
కొనగా తీరనిది కొసరగా తీరునా!
కోడిగుడ్డుకు ఈకలు లాగినట్టు.
కోడి నలుపైనా గుడ్డు తెలుపే.
కోడిగుడ్డు పగలకొట్ట గుండ్రాయి కావలెనా?
కోతికి అద్దం చూపినట్లు.
కోటి విద్యలు కూటి కొరకే.
కోడలికి బుద్ధి చెప్పి అత్త తెడ్డునాకినట్టు
కోతికి కొబ్బరికాయ దొరికినట్టు.
కోతి పుండు బ్రహ్మ రాక్షసి.
క్షేత్రమెరిగి విత్తనం, పాత్ర యెరిగి దానం.
గతిలేనమ్మకు గంజియే పానకం.
గంతకు తగిన బొంత.
గతిలేనమ్మకు మతిలేని మొగుడు.
గాజుల బేరం బువ్వకు సరి.
గాడిదకు గడ్డి వేసి, ఆవును పాలిమ్మనట్లు.
గాడిద పుండుకు చూడిద మందు.
గాలిలో మేడలు కట్టినట్లు.
గుఱ్ఱానికి గుగ్గిళ్ళు తిననేర్పవలెనా
గొఱ్ఱె ఏడిస్తే తోడేలుకు విచారమా
గుండ్రాయిదాస్తే పెళ్ళి ఆగిపోతుందా!
గుడినీ గుడిలో లింగాన్నీ మింగేసాడు.
గుడ్డి కన్నా మెల్ల మేలు.
గుడ్డి ఎద్దు చేనులో పడ్డట్టు.
గుడ్డు వచ్చి పిల్లను వెక్కిరించినట్టు
గుమ్మడి కాయల దొంగ అంటే భుజాలు తడుముకున్నట్టు.
గురవింద తనకింద నలుపు తానెరుగదు గదా!
గురువుకే పంగనామాలు పెట్టినట్టు.
గుఱ్ఱం గుడ్డిదైనా దాణా తప్పదు.
గోచీకి పెద్దది అంగవస్త్రానికి చిన్నది.
గోటితో పొయ్యేది గొడ్డలిదాకా వచ్చింది.
గోడలకు చెవులుంటాయి.
గోరంత దీపం కొండంత వెలుగు.
గోరు చుట్టు మీద రోకలి పోటు.
చంద్రునికో నూలుపోగు.
చందమామను చూచి కుక్కలు మొరిగినట్లు.
చక్కనమ్మ చిక్కినా అందమే!
చదివేస్తే ఉన్నమతి పోయినట్టు.
చాపకింద నీరులాగా!
చింత చచ్చినా పులుపు చావదు.
చిత్తం శివుడి మీద భక్తి చెప్పుల మీద.
చీకటి కొన్నాళ్ళు వెన్నెల కొన్నాళ్ళు.
చెవిటి వానివద్ద శంఖం ఊదినట్టు.

**సంకలనం : శ్రీమతి S.N.లక్ష్మీ సరిత**
సికింద్రాబాద్

*With Best Compliments*

**K Chidambaram**
Advisor

**T Ramam**
Advisor

VYSPRO-INDIA VYSPRO-INDIA VYSPRO-INDIA VYSPRO-INDIA VYSPRO-INDIA VYSPRO-INDIA VYSPRO-INDIA VYSPRO-INDIA

25 December 2008 13:33:48
clc150r8c

# VYSPRO-INDIA


VYSPRO INDIA
Regd. No. 5837 of 1998

## VYSYA PROFESSIONALS ASSOCIATION

Flat No. 101, H. No. 1-8-702/4, Vijetha Madhuram, Near Shankar Mutt, Nallakunta, Hyderabad-44, Tel: 040-2760 5490/91,
web: www.vysproindia.org, e-mail: vysproindia@rediff.com

